అన్నదాతలకు దీపావళి శుభాకాంక్షలు



**లక్ష్మీనరసింహ ట్రేడర్స్**

పత్తి, మక్క, అపరాలు, కొనుగోలు చేయబడును.

గ్రేన్ మార్కెట్ పరకాల

ప్రో॥ పాత రాజు సెల్:9848836538



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 31 | అక్టోబర్ | 2024 | పేజీలు : 21


## అకాల వర్షానికి నేలమట్టమైన వరి పంటలు

ఆందోళనలో రైతన్నలు



2 లో



2 లో

## మావోయిస్టు లేకతో భయాందోళనలో నాయకులు

# వెలుగుల కేళి... దీపావళి



- విజయానికి ప్రతీకగా నిర్వహించుకునే పండుగ
- నోములు, వ్రతాలకు ప్రత్యేకం
- బాణా సంచా, ప్రమిదలు, పూల దుకాణాల్లో సందడి
- కిక్కిరిసిన మార్కెట్లు
- ఇంటింటా నెలకొన్న సందడి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 30, చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా జరుపుకొనే ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చీకటిని పారద్రోలుతూ వెలుగులు నింపే పండుగే దీపావళి. విజయానికి ప్రతీకగా పండుగను మిగతా 2లో..


# పదవీ విరమణ శుభాకాంక్షలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు ఇంచార్జీ ములుగు జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి



శ్రీ మహమ్మద్ సిరాజ్ - ఉర్-రహమాన్

మోటార్ వెహికిల్స్ ఇన్స్‌పెక్టర్ / ఆర్.టి.ఓ






ఇట్లు

అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్, రవాణా శాఖ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు...



# అకాల వర్షానికి నేలమట్టమైన వరి పంటలు

### ఆందోళనలో రైతన్నలు

చెన్నారావుపేట అక్టోబర్ 30 (సూర్య మేజర్ న్యూస్): అకాల వర్షానికి వరి పంటలు నేల వాలాయి. బుధవారం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలతో కూడిన వర్షం పడడంతో పత్తి నాయక్ తండా, దుబ్బ తండాలలో వరి పంటలు నెలవాలాయి. గుగులోతు ఈరు, జాటోత్ ఈర్య, బానోతు పత్తి నాయక్, బానోతు రాజు తదితర రైతులకు చెందిన వరి పంటలు నేలమట్టమయ్యాయి. దీంతో చేతికి అందివచ్చిన వరి పంటలు అకాల వర్షానికి నేలమట్టం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో నేలమట్టమైన వరి పంటలను సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## మావోయిస్టు లేక తో భయాందోళనలో నాయకులు



కాటారం, అక్టోబర్ 30, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లాలో మావోయిస్టులు విడుదల చేసిన లేక కలకలం సృష్టిస్తుంది. దళిత బందు పేరుతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ నేతలరా ఖబర్దార్ అంటూ హెచ్చరించింది. ఈ హెచ్చరికతో కాటారం సబ్ డివిజన్ నాయకుల్లో భయభ్రాంతులకు గురవుతున్నట్లు వినికిడి. సాధారణంగా మావోయిస్టులు హెచ్చరిస్తూ కరపత్రాలు పోస్టర్లను విడుదల చేస్తూ ఉంటారు. కానీ ఈసారి మాత్రం మావోయిస్టులు ముందడుగు వేసి కొందరి రాజకీయ నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ లేఖను విడుదల చేయడం భూపాలపల్లి జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ లో ఒక్కసారిగా వాతావరణం ఏర్పడింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన దళిత బంధు పేరుతో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దళిత బంధు ఇప్పిస్తామని ఆశలు చూపి అమాయక ప్రజలను నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన రాజకీయ బ్రోకర్ లారా ఖబర్దార్ అంటూ, అమాయక ప్రజలను నుండి వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇవ్వాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి జగన్ పేరుతో లేక విడుదల చేశారు. ఈ లేఖతో పేర్లు ఉన్న నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మావోయిస్టు లేక తోనైనా అమాయక ప్రజల నుండి తీసుకున్న పైసలు వస్తాయని దళిత బంధు బాధితులు భావిస్తున్నారు....

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సివిల్ సప్లై మేనేజర్




వాజేడు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని ములుగు జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంభూపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు .సరిహద్దు ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ముందస్తు సమాచారంతో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఒకవేళ ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం వచ్చినట్లయితే పత్రాలు ఉన్నాయా లేవా అని పరిశీలించి లేనిపక్షంలో వెంటనే వాహనాలు అదుపులోకి తీసుకోవాలని అన్నారు ,పిడియస్ ,సియమ్ ఆర్ నుండి వచ్చె బియ్యానికి వెంటనే సీజ్ చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని అంతే కాకుండా ఒక రిజిస్టర్ను ఏర్పాటు చేసి నిత్యం వచ్చి పోయే వాహనాలను నమోదు చేయాలని అక్కడ ఏర్పాటు చేసిన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వాజేడు తాసిల్దార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగుల కేళి... దీపావళి

మొదటి పేజీ తరువాయి..

జరుపుకోవడం అనవాయితీ. ఈ మేరుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం దీపావళి పండుగ జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దీపావళి పండుగ సందడి మొదలైంది. ఇంటింటా దీపాల వెలుగులతో సందడి మొదలైంది. ఇంటింటా దీపాల వెలుగులతో సందడి నెలకొంది. చిన్నా పెద్ద తేడా లేకుండా బాణాసంచాలతో చిమ్మ చీకట్ల ను చెల్లాచెదురుగా చేసే సంబురానికి ప్రజలు సిద్ధమయ్యారు.

### నోములు, వ్రతాలకు ప్రత్యేకం...

దీపావళి పండుగ నోములు, వ్రతాలకు ప్రత్యేకం. ప్రతి ఇంటా సిరులు పండాలని, అనందం నిండాలని ఉమ్మడి జిల్లాలో ప్రతి వాకిట వెలుగులు విరియాలని కోరుతూ దీపావళి పండగును సంతోషంగా జరుపుకుంటారు. ఏ వీధి చూసిన బాణ సంచా చప్పుళ్లే. పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లోనూ దీపావళి కళ ఉట్టిపడుతుంది. పండుగ సందర్భంగా వచ్చిన బంధువులతో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. పట్టణంలో తెరుచుకున్న టపాసు దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. నూతన వస్త్రాల కోసం పిల్లా పెద్దలు తరలి రావడంతో వస్త్ర దుకాణాలు, కిరాణ దుకాణాలు నిండుగా కనిపిస్తున్నాయి. నూనె ఒత్తులను వెలిగించడం కోసం ఇంట్లో దాచిన ప్రమిదలు మళ్లీ సిద్ధమవుతున్నాయి. పూల దుకాణాలు, మిఠాయి దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. రంగురంగుల ప్రమిదలు కొనుగోళ్లు చేయడానికి మహిళలు అసక్తి చూపుతున్నారు. దీపావళికి రెండు రోజుల ముందే ప్రత్యేకంగా ఇళ్లు, వాణిజ్య దుకాణాలల్లో పూజలు చేస్తూ దానికి సంబంధించిన ఆచార వ్యవహారాలను సంప్రదాయ సిద్దంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా లక్ష్మీదేవికి పూజలు చసి ధనాన్ని పొదుపు చేసేలా నిర్ణయాలు తీసుకుంటారు. స్థిరాస్తి రూపాలైన బంగారం, భూమి వంటి కొనుగోళ్ల కు శ్రీకారం చుట్టారు. మరుసటి రోజు నువ్వుల నూనే రాసుకుని నలుగు పిండితో స్నానమాచరిస్తారు. ఉత్తరేణి మొక్కతో చిన్న పిల్లలకు దిష్టి తీస్తుంటారు.

### దీపం.... మహాలక్ష్మీ స్వరూపం....

దీప జ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా కాకుండా మనోవికాసం, ఆనందం, సజ్జనత్వం , సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. అంతేకాకుండా దీపావళి అమావాస్య రోజున మహాలక్ష్మీ పూజకు అధికా ప్రాధాన్యత ఉంటుంది. సహస్ర నామాలతో, అష్టోత్తరాలతో దండకాలతో, భక్తి ప్రవత్తులతో లక్ష్మీదేవిని ప్రసన్నం చేసకోవడానికి పూజిస్తారు. అనంతరం మహిళలంతా సంధ్యా సమయంలో మట్టి ప్రవిదల్లో దీపాలు వెలిగించడం ఆనవాయితీగా వస్తోంది.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి ప్రశాంత్



### విద్యార్థి ప్రశాంత్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను అభినందించిన ఉపాధ్యాయులు

చెన్నారావుపేట అక్టోబర్ 30 (సూర్య మేజర్ న్యూస్): రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి బాదావత్ ప్రశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సునీత బుధవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నవంబర్ నెల 3, 4, 5 తేదీలలో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.

రాష్ట్ర సాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని, ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని ఇంచార్జ్ హెచ్ ఎం. సునీత, ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.



### మృతురాలి కుటుంబానికి పరామర్శ

శాయంపేట,అక్టోబర్ 30,( సూర్య న్యూస్) : మండల కేంద్రానికి చెందిన మారేపల్లి వజ్రమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ ( బుజ్జన్న ) వజ్రమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ మారేపల్లి కట్టయ్య, నాయకులు బాసని మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా తిరుపతి గౌడ్



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా పెరుమాండ్ల తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం కుందూరుపల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా పెరుమండ్ల తిరుపతి గౌడ్ సెక్రెటరీగా యంసాని సంతోష్ , కాసిటి రవీందర్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా కోరే రమేష్ మొదటి వైస్ ప్రెసిడెంట్ గా రవీందర్ రెడ్డి అల్లూరి రెండవ వైస్ ప్రెసిడెంట్ పిట్ట బిక్షపతి జనరల్ సెక్రటరీగా గడ్డం వెంకటస్వామి జాయింట్ సెక్రెటరీగా తుమ్మల రవి , ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నల్లబెల్లి అభినవ రావు , అడ్వైజర్ నెంబర్ ఫోరండ్ల సంతోష్ , ఈసీ నెంబర్ అల్లూరి రవీందర్ రెడ్డి ఈసీ మెంబర్ అంకిల్లా రఘుపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అంకిత భావంతో విధి నిర్వహణ



**ఉద్యోగ బాధ్యత ఎంతో తృప్తినిచ్చింది**
**సమాజ గుర్తింపు నిచ్చింది**
**అందరి సహకారంతోనే ఉన్నత స్థితికి**
**పదవీ విరమణ సందర్భంగా**
**ములుగు ఆర్ టి ఓ సిరాజ్ మనోగతం**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 30 (మేజర్ న్యూస్): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశానని, తన పదవీ విరమణ ఉద్యోగ బాధ్యతలు తనకు ఎంతో సంతృప్తిని మిగిల్చాయని ములుగు ఆర్టీవో మహమ్మద్ సిరాజ్ ఉర్ రెహమాన్ అన్నారు. పదవీ విరమణ సందర్భంగా బుధవారం ములుగు ఆర్టీవో కార్యాలయంలో భోజన సమయంలో ఆయన సూర్యా ప్రతినిధితో మాట్లాడారు. ఉన్నతాధికారుల, సహచరుల సహకారంతో తన ఉద్యోగ నిర్వహణ ఏలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగిందని, నిజాయితీ నిబద్దలతో తాను చేసిన పని తనకు ఎంతో సంతృప్తి మిగిల్చిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మారుమూల గ్రామంలో పుట్టి ఎంతో మందికి సేవ చేసే అవకాశం తనకు రవాణా శాఖ కల్పించిందన్నారు. 1992లో రవాణా శాఖలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆర్టీవో గా పదవీ విరమణ పొందడం సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోటులకు,




అడ్డంకులను ఎదుర్కొంటూ ఎంతోమందికి ఉద్యోగిగా సేవ చేసే అవకాశం అదృష్టం దక్కడం ఇంతకుమించిన తృప్తి ఏది లేదన్నారు. సహచరుల ఉన్నతాధికారుల పూర్తి సహాయ సహకారాలతో తన విధి నిర్వహణ కొనసాగిందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలి

### బాణాసంచాలు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలంటూ ప్రజలకు పలు సూచనలు చేశారు. బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చు విధంగా చూడాలని సూచించారు. బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. బాణసంచా దుకాణాల వద్ద రక్షణ చర్యలు పాటించాలని, ఎక్కడ పడితే అక్కడ బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలను, కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యోగ పదవీ విరమణపొందుతున్న సంపత్ రావుకి ఘన సన్మానం



నెల్లికుదురు అక్టోబర్ 30 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోనిమేచరాజుపల్లి గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిచేస్తూ పదవి విరమణ పొందుతున్నమట్టపల్లి సుకన్య సంపత్ రావులకు బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించి, విద్యార్థులు రకరకాల వేషధారణలతో సంస్కృతిక కార్యక్రమాలతో వీడుకోలు పలికారు. అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ తన అనుభవంలో ఎదురైన ఎత్తుపల్లాలను గూర్చి వివరించారు.విద్యార్థులందరూశ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలను పొందాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్, ప్రధానోపాధ్యాయురాలు మంగుతాయి, పి ఎస్హెచ్ ఎం రమేష్,ఉపాధ్యాయులు శాగంటి స్వామి, రవికుమార్, మహేందర్ ,చంద్రశేఖర్, అశోక్, లక్ష్మీనారాయణ,శశి కుమార్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన

## నూతన ఆర్డీవో రాథోడ్ రమేష్

హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను హనుమకొండ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ ప్రావీణ్య ను, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో కు కార్యాలయ ఉద్యోగులు,



సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

ఇనుగుర్తి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలనే కార్యక్రమంలో భాగంగా ఇనుగుర్తి మండలంలోని అన్ని పత్రికలకు చెందిన విలేకరులు బుధవారం మండల కేంద్రంలోని వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్,హౌసింగ్ కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే(ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం మేలు చేయాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వంలో పది సంవత్సరాల నుండి ఎదురుచూడడం జరిగిందని ఆయనప్పటికీ జర్నలిస్టుల కనీస కోరికలైన ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరిక మాత్రం నెరవేరా లేకపోయిందని అన్నారు.ఈ ప్రభుత్వంలో అయిన వాటిని సాధించాలనే ఆలోచనతో నూతన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మొదలుపెట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా యూనియన్లకు అతీతంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ వారి అర్హతలను బట్టి విధివిధానాలు రూపకల్పన చేసి ఇళ్ల స్థలాలను కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నారని ఆ కార్యక్రమంలో భాగంగానే టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో సామాజిక దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ శిల్పారామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని వేలాదిమంది జర్నలిస్టులతో టియుడబ్ల్యుజే(ఐజేయు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరవుతారని,ఆ సమావేశంలో జర్నలిస్టులందరికీ ఒక తీపి కబురు అందుతుందని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల ఆకాంక్షలు నెరవేరాలని అన్నారు.అదేవిధంగా



త్వరలోనే టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలంలో నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు.సమావేశం అనంతరం మండలంలోని జర్నలిస్టులు బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ కు దరఖాస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి,జిల్లా ఉపాధ్యక్షులు రావూరి ప్రశాంత్ మరియు మండలానికి చెందిన వివిధ పత్రిక విలేకరులు షేక్ యాకూబ్ వాహేద్,జాటోత్ సంతోష్,బానోత్ మోహన్,గంజి వీరేందర్ రెడ్డి,గుండ్ల సునీల్ కుమార్,ఎలమద్రి ప్రభాకర్,గాడుదుల గణేష్,కుంభం మహేందర్ రెడ్డి,గండు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ హోంగార్డ్కు యూనిఫాం అందజేసిన పోలీస్ కమిషనర్



వరంగల్ గ్రాండ్ అక్టోబర్ 30 సూర్య న్యూస్ : వరంగల్ ట్రాఫిక్ హోంగార్డ్ సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా బుధవారం ట్రాఫిక్ యూనిఫారాన్ని అందజేసారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమములో వరంగల్ ట్రాఫిక్ విభాగంలో నిరంతరం ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగారడ్స్ సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన ట్రాఫిక్ యూనిఫారాన్ని అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ సిబ్బంది యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, హోంగారడ్స్ పనితీరు అభినందనీయమని, నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ హోంగారడ్స్ భూమిక కీలకమని, ట్రాఫిక్, సమస్యలతో పాటు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ హోంగారడ్స్ శ్రమించాల్సి వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ పాల్గోన్నారు.

## విద్యుత్ భారాన్నిఆపింది బిఆర్ఎస్ నాయకుల పోరాటమే

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

### కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలు అమలుచేసేవరకు పోరాడుతాం



నెల్లికుదురు అక్టోబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాన్ని ఆపడం బిఆర్ఎస్ నాయకుల వల్లే అవుతుందనిమాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. కొన్ని కోట్ల విద్యుత్ భారాన్ని ఆపినందుకుగాను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చిసంబరాలు నిర్వహించారు.అనంతరం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూసుమారు 18,500 కోట్లవిద్యుత్ భారాన్నిఆపడంలో బిఆర్ఎస్ విజయం సాధించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదనిఎవరిపనులువాళ్ళుచేసుకుంటూ ప్రజలకు ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలని అన్నారు.హైదరాబాదులో మూడు సముద్రాలు ఉన్నాయంటూవాటిని మేమే మాయం చేసామంటూ మాట్లాడడం విజ్ఞతకు విజ్ఞానానికి వదిలేస్తున్నామని అన్నారు.2 లక్షల రుణమాఫీ రైతుబంధు,మూసీ నదిచుట్టుపక్కల ధ్వంసమైన ఇండ్ల ప్రజలకున్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాడుతామనిఅన్నారు.వచ్చే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చూపిస్తామని సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిమేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, ఎంపిటిసిల పోరంమండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొజ్జ నాయక్,కాసంవెంకటేశ్వర్ రెడ్డి,మాజీకోఆప్షన్ సభ్యులు ఎండి రహమాన్,పట్టణ అధ్యక్షులుగొట్టుముక్కలఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి హెచ్ అశ్విన్,మాజీ సర్పంచులుకొమ్ము అనిల్,బోల్లెపల్లి శ్రీనివాస్, రాధిక రమేష్,నాయకులుపులి రామచంద్రు,ఇస్లావత్ హనుమంతు, కందగట్ల వెంకటేష్,తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ ప్రతినిధి,అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డిఏ, అధికారులు, రైస్ మిలర్లతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జీవో 27 ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ ను సమర్పించి నట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఒక్కో రైసు మిల్లుకు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. వారం రోజుల లోపు బ్యాంకు లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను రైస్ మిల్లర్లు సమర్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. సన్న, దొడ్డు రకం ధాన్యాల లోడులను



వేరువేరుగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 24 గంటల్లోగా అధికారులు పరిష్కరించాలన్నారు. నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:నిరక్షరాసులను, అక్షరా సులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం వయోజన విద్యాశాఖ నవభారత సాక్షరత కార్యక్రమం సమావేశం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎం రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి, సిహెచ్ మధుసుధన్ డిఎం హెచ్వో, వెంకన్న డిఐఓ, ఆఫీసర్ ఆఫ్ ఎన్ఐఎల్పి వేణు గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సర్వే ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులల్లో పురుషులు 19639, స్త్రీలు 35158 మొత్తం 54,777 ఉన్నట్లు తెలిపారు. దీనిలో ప్రస్తుతం తీసుకోబడిన టార్గెట్ వివరములు పురుషులు 7854 స్త్రీలు 11782 మొత్తం 19636 తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుల ద్వారా, డి ఆర్ డి ఎ విభాగము సహాయక బృందాల ద్వారా, డి ఐ ఓ విభాగము ఇంటర్మీడియట్ విద్యార్థుల ద్వారా, జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని స్వయ సహాయక బృందాల ద్వారా, జిల్లా సంక్షేమ అధికారి అంగన్వాడీ టీచర్ల ద్వారా డిఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ద్వారా వారి వారి పరిధిలోని నిరక్షరాశులను గుర్తించి అక్షరాస్యుల ద్వారా



మ్యాచింగ్ జరిపి జిల్లాలో నిరక్షరాశులను అక్షరాస్యులుగా చేయాలని జిల్లా అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయండి





## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్30 మేజర్ న్యూస్(సూర్య): ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పురోగతి,తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31వేల 800 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా,అందులో 1957 దరఖాస్తులు మాత్రమే పరిశీలించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు అలసత్వాన్ని వీడి అంకితభావంతో దరఖాస్తుల పరిశీలన వేగిరం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎల్ఆర్ఎస్ పరిశీలన కోసం ఏర్పాటు చేసిన ప్రతి బృందం ప్రతిరోజు ఖచ్చితంగా ఇరవై దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను అదే రోజు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ,మున్సిపల్,సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలన పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రత్నకుమారి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానర్ రవీంద్ర రడెకర్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30 ,మేజర్ న్యూస్ (సూర్య): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలందరికి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలను హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జిల్లా ప్రజలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. జీవితాల్లో చీకట్లు తొలగిపోయి వెలుగులు నిండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## 2న బీసీ కమిషన్ సభ్యులు రాక

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30 ,మేజర్ న్యూస్: స్థానిక సంస్థల రిజర్వేషన్ల కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం రానున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి పాల్గొననున్నట్లు తెలిపారు. నవంబర్ 2న ఉదయం 10 నుంచి వరంగల్ ఉమ్మడి జిల్లాలైన వరంగల్, హన్మకొండ, ములుగు, భూపాలపల్లి మహబూబాబాద్, జనగామ జిల్లాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తారని వివరించారు. వరంగల్ జిల్లాకు సంబంధించిన ప్రజలు తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ బృందానికి సమర్పించాలని కలెక్టర్ కోరారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ ప్రతినిధి అక్టోబర్30 మేజర్ న్యూస్(సూర్య): దీపావళి పండుగను పురస్కరించుకుని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి సురేఖ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగ భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని,హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ అని మంత్రి అన్నారు.చీకటిని వెలుగు పారద్రోలినట్టే ఎన్నటికైనా అధర్మం పై ధర్మం విజయం సాధిస్తుందని దీపావళి పండుగ తెలియజేస్తుందని మంత్రి సురేఖ అన్నారు.దీపావళి రోజున వెలిగించే దీపాలు మనిషిలో జ్ఞానచైతన్యాన్ని పెంపొందించాలని మంత్రి ఆకాంక్షించారు. వెలుగులు పంచే దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బాణసంచా కాల్చే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను, సకల శుభాలను తీసుకురావాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిష్టతో అడుగులు వేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



లింగాల ఘనపురం, అక్టోబర్ 30 ,మేజర్ న్యూస్: నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం లింగాల ఘనపురం మండలం పటేల్ గూడెం, జనగామ మండలం పెంబర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు నిర్వహించాలని తెలిపారు. ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకు సూచించారు. తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని, కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. అన్ని కేంద్రాలలో మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులకి ఏమైనా అనారోగ్య సమస్య లు వస్తే వెంటనే స్పందించి తగు టాబ్లెట్ ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు . ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను,కొనుగోలు, చెల్లింపులకు, గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమం లో సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.



# బాలికల భద్రతకు భరోసా అందించాలి

### బాలిక సాధికారికత

### క్లబ్‌లతో ప్రత్యేక అవగాహన కలిగించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లోని అన్ని పాఠశాలల్లో బాలిక , శిశు సాధికారత క్లబ్బులు ఏర్పాటు చేసి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు .బాలిక,శిశు సాధికారత క్లబ్ల ఏర్పాటు పై బుధవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్య వివాహాలు, లింగ వివక్ష, ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధపర్చడమే లక్ష్యంగా అన్ని పాఠశాలల్లో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక





కమిటీ లను ఏర్పాటు చేయాలన్నారు . విద్యాశాఖ, పోలీస్శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి బాలికలకు ఎదుగుదలతో పాటు వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, జీవన నైపుణ్యంపై ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వైద్యుల సహకారంతో అవగాహన కల్పించాలన్నారు. బాలికల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, లైంగిక దాడులకు అడ్డుకోవడంపై అవగాహన సదస్సులు, బాల్య వివాహాలు, హింస, తదితర సమస్యలపై క్షుణ్ణం గా తెలియ చేయాలన్నారు. 100, 1098, 181 వంటి టోల్ ఫ్రీ నంబర్లను పాఠశాలలో ప్రదర్శించాలన్నారు.ప్రతీ నెల ఒక సమావేశం ఏర్పాటు చేసి బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ ట్చ, మహిళల, బాలికల భద్రత చట్టాల మీద, ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించాలని అధికారులకు సూచించారు. సమస్యలు ఎదురైన సందర్భం లో ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలిగించాలన్నారు.బాలికల సమస్యలను పరిష్కరించడానికి, వివిధ అంశాలలో వారిని చైతన్య పరిచేందుకు బాలిక, శిశు సాధికారత క్లబ్ లు ఎంతో దోహద పడుతాయన్నారు. సమావేశం లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, గౌసియా బేగం, డి ఏం ఎచ్ ఓ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దర్శిని ప్రణాళికలను సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి అక్టోబర్30 మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులు తెలంగాణ దర్శిని కార్యక్రమం ద్వారా చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ జిల్లాలోని రెండో తరగతి నుండి డిగ్రీ వరకు విద్యానంభ్యసిస్తున్న విద్యార్థులు ఎలాంటి ఖర్చు లేకుండా చారిత్రక,పర్యాటక ప్రదేశాలను అన్వేషించడానికి సిద్ధం చేస్తున్న ప్రణాళిక పై కలెక్టర్ సమీక్షించి సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం క్లబ్స్ లో సభ్యత్వం పొందిన విద్యార్థులతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2 నుండి 4వ తరగతి వరకు,నాలుగు నుండి ఆరో తరగతి వరకు,ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు, ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుప్రక్కల జిల్లాలలో చారిత్రక, పర్యాటక ప్రాంతాలను తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్,జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సౌజన్య, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### -అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్30,మేజర్ న్యూస్(సూర్య):దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తెలిపారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన 24–25, సంవత్సరం వానాకాలం సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అందుకు సంబంధించి ఐకెపి (64) సహకార శాఖ (153) గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ (11) ఇతరులు 6 మొత్తం (234) దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపామని, సన్న రకాలు, దొడ్డు రకాలు, కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయనున్నట్లు, ప్రభుత్వ సూచనల మేరకు మాయిశ్చర్ వచ్చేంతవరకు చూసి కేంద్రాలకు దాన్యం తీసుకురావాలన్నారు. టార్పాలిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని,






కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని జియో ట్యాగింగ్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ధాన్యం తీసుకువచ్చే రైతుకు వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి అవగాహనను కల్పించాలని తద్వారా వెంట వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు.సివిల్ సప్లై,వ్యవసాయ, మార్కెటింగ్, ట్రాన్స్పోర్టేషన్, రెవెన్యూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి హెచ్ ఓ మరియన్న, వ్యవసాయ శాఖ ఏడి మురళి, లీగల్ మెట్రోలజీ విజయ్ కుమార్, ఆర్టీవో సాయి చరణ్, మెప్మా పీడీ విజయ, డిఎం మార్కెటింగ్, తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి సర్వే మ్యాపింగ్ పరిశీలన మహబూబాబాద్ పట్టణంలోని 14, వార్డు, రామచంద్రపురం, సమగ్ర ఇంటింటికి సర్వే మ్యాపింగ్ ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, లెనిన్ వత్సల్ టోప్పో, ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ఏ ఒక్క ఇల్లు మిస్ కాకుండా సర్వే నిర్వహించాలని, డబుల్ సర్వే రాకుండా చూడాలని, సూచించారు.అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి ఉన్నారు.

## మద్యం మత్తులో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యా ప్రయత్నం చేసిన యువకుడు

వర్ధన్నపేట.అక్టోబర్30(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలం రామోజీ కుమ్మరిగూడెం తండా గ్రామానికి చెందిన భూక్య గణేష్ (30) అనే వ్యక్తికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా భార్య కాపురానికి రాకపోవడం



వలన జీవితం పై విరక్తి చెంది గతంలో ఉరి వేసుకుంటే కుటుంబం సభ్యులు కాపాడిన్నారు. మళ్ళీ బుధవారం రోజున వాటర్ ట్యాంక్ ఎక్కి దూకెందుకు ప్రయత్నించగా గ్రామానికి చెందిన యువకులు నచ్చచెప్పి కిందకు దించడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

# సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి



## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, అక్టోబర్ 30 , మేజర్ న్యూస్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో మున్సిపల్ పరిధిలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదు పై ఏర్పాటు చేసిన మండల స్థాయి ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూసర్వే ను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్యూమరేటర్ లు పూర్తి స్థాయిలో అవగాహన పొందాలన్నారు. జిల్లా కోడ్ 19, మున్సిపల్ కోడ్ 01లను తప్పక నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ లో ఉన్న 30 వార్డులలో ఏ ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టారాదన్నారు. సేకరించిన వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తెలియ నివ్వరాదన్నారు. శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ గోపిరామ్, మున్సిపల్ కమిషనర్



వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, జిల్లా పరిశ్రమల అధికారి సతీష్, చేనేత జౌళి శాఖ అధికారి చౌడేశ్వరి, మండల మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.



# ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలి

### టపాసులు కాల్చే ముందు జాగ్రత్త వహించాలి

### ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఒక్కొక్క దీపం వెలిగిస్తూ చీకట్లని పారద్రోలినట్లు.. ఒక్కొక్క మార్పు సాధించుకుంటూ బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు.దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీప కాంతుల జ్యోతులతో సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానని,కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలు,సిరి సంపదలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, ప్రతి ఇంట దీప కాంతులతో వెలుగులు నింపాలని ఎంపీ తెలిపారు. ఈ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. ఈ సందర్భంగా మరోసారి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### కార్యకర్తలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ (సంగెం) అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): నియోజకవర్గం లోని సంగెం మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామాలలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు.గ్రామాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని,రైతుబంధు,రైతుభీమ రాక,విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు కష్టాలు పడుతున్నారని,ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని,పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేయ డంతో గ్రామాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి మా ట్లాడుతూ గ్రామాల వారీగా కార్యకర్తలతో కలిసి సమావేశాలు నిర్వహించాలని, సమన్వయ కమిటీ సభ్యులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు.మండల స్థాయి నాయకులు గ్రామాల్లోని కార్యకర్తలకు ఏదైనా సమస్యల ఎదురైతే పరిష్కరించా లన్నారు. అవరసరమైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు.ఆరు గ్యారెంటీల హామీల



పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మంజురై ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన వారికి బిల్లుల గురించి నాయకులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళగా బిల్లుల మంజూరుపై కోర్టులో కేసు నడుస్తున్నదని, త్వరలోనే సానుకూలంగా తీర్పు వస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే చల్లా తెలిపారు.ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జల్లి రైతు మిత్ర పరపతి సంఘం ఎన్నిక





చెన్నారావుపేట అక్టోబర్ 30 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో రైతు మిత్ర పరపతి సంఘం కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగపండ్ల చిన్న రాజు, ఉపాధ్యక్షులుగా మేరుగు రాజు, క్యాషియర్ గా నాంపల్లి చిన్న నరసయ్య, గౌరవ అధ్యక్షులుగా అంబాల రవి, కొంకాల భద్ర స్వామి, కొంకాల బాబు,కమిటీ సభ్యులుగా సంగెం రమేష్, జంపాల వీరన్న, తుమ్మేటి సుధాకర్, పిల్లల వీరన్న, నల్లగుంట్ల శీను, భీముడు సందీప్ రెడ్డి, వంగపండ్ల అనిల్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## సిపిఐఎం మహాసభను విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: సిపిఐఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని, విరివిగా విరాళాలు ఇచ్చి, భవిష్యత్తు పోరాటాలకు సహకరించలను సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా(సిపిఐఎం) మూడవ మహాసభలు 2024 నవంబర్ 24.25 తేదీలలో కామ్రేడ్ సీతారామయ్య ఎచూరి నగర్, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాసభలు రెండు రోజులపాటు జరగనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గొల్లపల్లి నాగయ్య , సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జై.వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలో గత మూడు



సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తులో ప్రజల సమరశీల పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరు రమేష్, పోలం పెద్ద రాజేందర్, పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, చింతల రజనీకాంత్, సూదుల శంకరు, ఎస్. ప్రీతి, ఆతుకూరి శ్రీకాంతు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**సర్వేపారదర్శకంగా,గోప్యంగా,**

**తప్పులు లేకుండా సేకరించాలి**

**ఈ సర్వే ప్రభుత్వ పథకాలు**

**ప్రతి పేదవారికి అందేల దోహదపడతాయి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్30 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నంబరు 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ,కుల సర్వే) పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.బుధవారం జిల్లా పరిషత్తు లో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి కలెక్టర్ సర్వే మార్గదర్శకాల పై మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీ వోలు,సూపర్వైజర్లకు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.సర్వే పారదర్శకంగా, గోప్యంగా,ఎలాంటి తప్పులు



లేకుండా సర్వే చేయాలని అన్నారు.వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం నిర్వహించాలని చెప్పారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సర్వేకు జిల్లా పరిషతు సీఈఓ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు.దీనిపై మండల స్థాయిలో గణకులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 2.63 లక్షల కుటుంబాలున్నాయని,150 కుటుంబాలకు ఒక్క గణకుడు చొప్పున 1841 గణకులచే సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. 10 మంది గణకులకు ఒక సూపర్వైజర్స్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్వైజర్స్ పది శాతం రాండంగా డేటా ఖచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు.ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు.ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు.ఈ సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.నవంబర్ 3 నుండి 6వ తేదీ వరకు గృహాల లిస్టింగ్ చేసుకొని నవంబర్ 6వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లోని అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేర బ్లాకు మించితే అదనపు బ్లాకులుగా కేటాయించి నమోదులు చేయాలని తెలిపారు.ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని,ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి (ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు.ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు .సూపర్వైజర్లు,ఫీల్ ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని,ఏదేని సందేహాలు వస్తే వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు.అనంతరం సర్వేకు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్ స్వయంగా శిక్షణ పొందిన అధికారులకు అడిగి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి,సిపిఓ గోవిందరాజులు, డిఆర్డీఓ కౌసల్యాదేవి,ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి జిల్లా,మండల స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

---

**2న బీసీ కమిషన్ సభ్యులు ఉమ్మడి జిల్లా హనుమకొండ కు రాక**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు సూర్యప్రతినిధి అక్టోబర్ 30 (మేజర్ న్యూస్): స్థానిక సంస్థల రిజర్వేషన్ల కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం రానున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ప్రకటనలో తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి పాల్గొననున్నట్లు తెలిపారు. నవంబర్ 2న ఉదయం 10 నుంచి ఉమ్మడి హనుమకొండ జిల్లాలైన వరంగల్, హన్మకొండ, ములుగు, భూపాలపల్లి మహబూబాబాద్, జనగామ జిల్లాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తారని వివరించారు. జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను, తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ బృందానికి సమర్పించాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

---

# నవంబర్ 2న బీసీ కమిషన్ బృందం పర్యటనకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్: నవంబర్ 2వ తేదీన బీసీ కమిషన్ బృందం రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్ఐసీ హాల్ లో బీసీ కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి హాజరవుతు న్నారని తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ బృందం రానుందని పేర్కొన్నారు. ఇందుకు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అధికారులు సమన్వయంతో సమావేశం సాగేందుకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా



నుండి ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు రానున్నారని అందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సమన్వయంతో ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై 2వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం సాయంత్రం 4:30 గంటలకు ప్రెస్ మీట్ లో కమిషన్ బృందం మాట్లాడుతారని వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి జి.రామ్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి సంబురాలు




గణపురం అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో బుధవారం భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతి విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే క్రమంలో భాగంగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పాఠశాల ఆవరణ దేదీప్యమానలంకరణ గా మార్చి, లక్ష్మీదేవి పూజ చేసి విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం లోకకంతకుడైన నరకాసురుని అధర్మ కృత్యాలను అరికట్టడానికి ఆనాడు సత్యభామ సంహరించిన చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర వధ నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ దీపావళి అంటే ''దీపాల వరుస' అని,చీకటిని పారద్రోలి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రకాశింపచేయడమేనని అన్నారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్



రేగొండ, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ అన్నారు బుధవారం రేగొండ మండల రైతు వేదిక లో సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే కార్యక్రమం పై రేగొండ కొత్తపల్లిగోరి మండల ఎన్యుమరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఏవిధంగా చేపట్టాలనే అంశంపై సూచనలు, సలహాలను ఇస్తూ వివరంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల సర్వే స్పెషల్ ఆఫీసర్లు కే. శ్రీనివాస్, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి, కొత్తపల్లిగోరి మండల సర్వే స్పెషల్ ఆఫీసర్ మంజుల దేవి, ఎంపీడీవో వెంకటేశ్వర రావు, రేగొండ తహశీల్దార్ శ్వేత, కొత్తపల్లిగోరి మండల తహశీల్దార్ వీరభద్రం, రేగొండ ఎంపీ ఓ రాంప్రసాద రావు ఉమ్మడి మండలాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటిని ఆస్తిగా భావితరాలకు అందించాలి




### నీటిని పొదుపుగా వాడుకోవాలి,వృదా చేయొద్దు

### జిల్లా భూగర్భ శాఖ జల అధికారి ఎం. అశోక్

గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) నీటిని పొదుపుగా వాడుకొని భావితరాలకు ఆస్తిగా అందించాలని జిల్లా భూగర్భ శాఖల జల అధికారి ఏం.అశోక్ అన్నారు.బుధవారం గీసుగొండ జూనియర్ కళాశాలలో భూగర్భ జల శాఖ వరంగల్ , పీస్ ఫర్ ఆల్ నేషన్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో7 భూగర్భ జలాల నియంత్రణ పెంపు నిర్వహణ పై అవగాహన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా భూగర్భ శాఖ జల అధికారి ఎం.అశోక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అవసరం మేరకే నీటిని వాడాలని,సూక్ష్మ నీటి సేద్యము పద్ధతులను పాటించాలని, వర్షపు నీటి నిర్మాణం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రైతులు సాంకేతిక సలహా తీసుకొని వ్యవసాయ బోరు బావులను నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోని పీస్ ఫర్ ఆల్ నేషన్స్ సాల్మన్ రాజు, భూగర్భ జల శాస్త్రవేత్త రవి, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు భూమి మీద నీటి వనరులు,భూగర్భ జల శాఖ చేపడుతున్న పనులు,భూగర్భ జలాల నాణ్యత పై విద్యార్థులకు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం గీసుగొండ ఎస్.ఐ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నీటిని పొదుపుగా అవసరం మేరకే వాడుకోవాలని,నీటిని వృదా చేయొద్దని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రమణాకర్, లెక్చరర్స్ ఎం.మహేందర్, లెక్చరర్స్ పీస్ ఫర్ ఆల్ నేషన్స్ డైరెక్టర్ సునీల్ కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## 2019 మున్సిపాల్ చట్టప్రకారం ఏటూరు నాగారం పంచాయతీని

# మున్సిపాలిటీగా ప్రకటించాలి



### బిజెపి నాయకుడు డాక్టర్ జాడి రామరాజు నేత

ఏటూరునాగారం . అక్టోబర్ 30. మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలోబీజేపీ మండలపార్టీ అధ్యక్షులు గాడిచార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశం బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పాలని అన్నారు. అదేవిదంగా ములుగు జిల్లాలో బీజేపీ చేసిన పోరాటం వలన సాధించిన విజయాల గత ప్రభుత్వం లో కూడా బీజేపీ పార్టీ తెరాస పార్టీ ప్రతి పక్షం పాత్ర పోషించి అగ్నిమపాక కేంద్రం కానీ ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బస్సు డిపో గురించి పోరాడి విజయం సాధించం అనేది చెప్పుకోవలిచిన అవసరం బీజేపీ ప్రతి కార్యకర్తపైన ఉన్నదని అన్నారు. అదేవిదంగా ప్రజల సమస్యలపై బీజేపీ పార్టీ కార్యకర్తలు పోరాడుతుంటే నాటి తెరాస నాయకులు కానీ నేటి కాంగ్రెస్ నాయకులు ఆస్తులు పెంచుకోవడం కోసమే పని చేస్తున్నారనేది ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నధాని అన్నారు.

అదేవిదంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపైన పోరా డుతూనే తెలంగాణ మున్సిపాల్ 1965/1994/2019 ప్రకారం ఏటూరు నాగారం గ్రామపంచాయతీ జనాభా 22వేల పైన ఉన్నందున మున్సిపాలిటీ గా ప్రకటించే వరకు ప్రజలపక్షాన పోరాటం చెయ్యడానికి బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా బీజేపీ మండల సభ్యత్వ కన్వీనర్ గద్దల హరిబాబు బీజేపి నాయకులు జానకి రావు, బొల్లికొండ సాంబయ్య, మోతె రవి, రాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నష్టం కలిగించేలా చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయాలు

### ఏనుమముల మార్కెట్ లో దళారుల హవా

### రైతులు స్వేచ్ఛగా పంటను అమ్ముకునేలా చూడాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్



గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఎనుమాముల మార్కెట్ లో చాంబర్ ఆఫ్ కామర్స్ తీసుకునే నిర్ణయాలు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు.వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయాల మధ్య బాధ్యతయుతమైన వ్యవహారిక సంబంధాలు కొనసాగుటకు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమరామూర్తి, రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ అధికారులకు తెలియకుండానే చాంబర్ ఆఫ్ కామర్స్ వారు ధరల విషయమై చేస్తున్న నిర్ణయాలు మార్కెట్ నియమాలకు విరుద్ధంగా ఉండడం శోచనీయమని, రైతు సరుకులు కొనుగోలు చేసిన అడ్తిదారుడు ఖరీదు దారునికి అమ్ముకునె విషయంలో ఖరిదు దారునికి అనుకూలంగా ఉండె విధంగా చాంబర్ఆఫ్ కామర్స్ తీసుకునే నిర్ణయం రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి నెలకొందనని, మొదట చూసిన ఖరీదు దారునికి తప్ప మరొకరికి కొనుగోలు చేయకూడదని మార్కెట్ లో ఉన్న ప్రచార మైక్ లో ఛాంబర్ నిర్ణయాలను ప్రకటించడం మానుకోవాలని అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ వారి తీసుకున్న నిర్ణయలను ముందస్తుగా మార్కెట్ అధికారులకు తెలియచేయాలని, ఇరువురి సమనవ్యయంతో ధరల ప్రకటన చేయడం మంచిదని,వ్యాపారులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడం కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. పరిపాలన వ్యవహారాలు సమగ్రంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,సమన్వయంతో పని చేయకుంటే మార్కెట్ అధికారులు ప్రేక్షక పాత్ర స్థితిలో వుండటంతో వ్యాపారులు విచ్చలవిడిగా ప్రవర్తించే పరిస్థితి ఉంటుందనీ,ధరల క్రమబద్ధీకరణ విచ్ఛిన్నం అయితే రైతులకు మార్కెట్ పై విశ్వాసం సన్నగిలుతుందని అన్నారు. గ్రామాల్లోకి దళారుల కొనుగోలు వ్యవహారం పెరిగిపోతుందని, మార్కెట్ లో ఆధారపడిన వారికి ఆదాయం తగ్గి, మార్కెట్ మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.ఇప్పటికైనా మార్కెట్ అధికారులు చొరవ చూపి కొంతమంది వ్యాపారుల చేతిలో మార్కెట్ ను బందీగా చేయకుండా, స్వేచ్ఛగా రైతులు పంటను అమ్ముకునే విధంగా నిబంధనలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ముందకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ,ఏఐకేఫ్ జిల్లా నాయకులు నగేష్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, జెండా అంబయ్య, రవీందర్ పాల్గొన్నారు.

## పిడుగు పడి కూలి మృతి

### కన్నతల్లికి గాయాలు

### కాల్ నాయక్ తండాలో చోటుచేసుకున్న సంఘటన



చెన్నారావుపేట అక్టో బర్ 30 (సూర్య మేజర్ న్యూస్): పిడుగు పడడంతో కూలీ మృతి చెందిన సంఘ టన మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో బుధవా రం చోటు చేసుకుంది. తండావాసుల కథనం ప్రకారం... ఇదే త ండాకు చెందిన కొర్ర నాగరాజు (30) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి మాదిరిగానే బుధవారం అదే తండాకు చెందిన బానోతు నరసింహ అనే రైతుకు పత్తి ఏరడానికి కూలి పనులకు వెళ్ళాడు. బుధవారం మధ్యాహ్నం వేళలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఒక్కసారిగా పడింది. దీంతో ఉరుముల శబ్దం రావడంతో తనతో వెళ్ళిన 20 మంది కూలీలు ఇళ్లకు రావడానికి పరుగులు పెట్టారు. వెనకాల అతను వస్తుండగా ప్రమాదవశాత్తు అతనిపై పిడుగు పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తన తల్లి శాంతికి ఎడమ చేయికి గాయాలయ్యాయి. మృతుడికి భార్య విజయ, మూడు సంవత్సరాల బాబు, 20 రోజుల క్రితమే పుట్టిన మరో బాబు ఉన్నారు. పిడుగు పడి భర్త నాగరాజు మృతి చెందడంతో కట్టుకున్న భార్య, కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. అలాగే కాల్ నాయక్ తండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## కూచిపూడి నాట్య కళాకారిణి అప్పంచందనకు వింద్రాణి అవార్డు

వరంగల్ లీగల్ :అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) నగరానికి చెందిన కూచిపూడి నాట్య కళాకారిణి కుమారి అప్పం చందన వి.ఆర్.చెన్నై,లాస్య డాన్స్ అకాడమీ చెన్నైలో సంయుక్తంగా నిర్వహించిన పోటీలో వింద్రాణి అవార్డును కైవసం చేసుకున్నట్లు నాట్య గురువు కొంతం వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. చెన్నైకి చెందిన ప్రముఖ సంస్థ వి ఆర్ చెన్నై, లాస్య డాన్స్ అకాడమీ చెన్నైలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 27 మంది నాట్య కళాకారులు పాల్గొనగా అద్భుత ప్రతిభ కనబరిచిన అప్పం చందనకు ఈనెల 26న వింద్రాణి అవార్డును చెన్నైలో ప్రధానం చేశారన్నారు. వరంగల్ నగరానికి చెందిన ఎన్సీఎన్ కళాక్షేత్ర స్థాపకులు, నాట్య గురువు కొంతం వెంకటేశ్వర్ల వద్ద కూచిపూడి నాట్యంలో శిక్షణ తీసుకున్న అప్పం చందన తెలుగు రాష్ట్రాల్లో వందకు పైగా ప్రదర్శనలు ఇచ్చి పలు అవార్డులు కైవసం చేసుకుందని తెలిపారు. అద్భుత ప్రతిభతో అవార్డు కైవసం చేసుకున్న అప్పం చందనకు ప్రముఖ కూచిపూడి నాట్య గురువు కొంతం వెంకటేశ్వర్లు, నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ వెనుకపల్లి తిరుపతయ్య తదితరులు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## గొర్రెకుంటలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### అందుబాటులో ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ సెమన్

### జిల్లా పశుగణాభి సంస్థ కార్యనిర్వాహక అధికారి డాక్టర్ వి.రఘుబాబు



గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని గొర్రెకుంట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన,గాలికుంట వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించినట్లు జిల్లా పశుగణాభి సంస్థ కార్యనిర్వాహక అధికారి డాక్టర్ వి.రఘుబాబు తెలిపారు.శిబిరంకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని,రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పీవీసి,డాక్టర్ . రామ్మోహన్,డాక్టర్ జి.శ్రీనివాస్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 134 పశువులు రాగా 64 ఎదుకు రాని 45 దూడలకు నట్టల నివారణ మందులు, 6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు.శిబిరంలో జేవివోలు కవి కుమార్ , నాగరాణి,ఎల్.ఎస్.ఎ రామ్మోహన్,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం.డి జహంగీర్, గోపాలమిత్రులు బి.సుధీర్ టి.అనిల్ , సమత గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



రేగొండ, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరామర్శించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన గణపాక సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు భలేరావు మనోహర్ రావు సూరమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సూరమ్మ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ



రేగొండ, అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): నిరుపేదలకు బియ్యం పంపిణి చేసి రేగొండ ఎస్సై మానవత్వం చాటుకున్నారు. మండలంలోని చెంచుపల్లి గ్రామంలో మంగళవారం ఎస్సై సందీప్ కుమార్ చెంచు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అందజేశారు. సుమారు 10 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సీసీ కెమెరాలు ఏర్పాటుతో

# నేరాల నియంత్రణ



**ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 30 మేజర్ న్యూస్: సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల ను నియంత్రించవచ్చని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ లో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగా సిఐ నరేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ గ్రామాల్లో కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాల నియంత్రణ చేయవచ్చని అంతేగాక తమ తమ ప్రాంతాలపై పూర్తిస్థాయి నిఘా ఉంటుందని సిఐ విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ మధ్య కాలంలో చాలామంది వ్యాపారస్తులు సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు వస్తూ తమ వంతు సహాయం అందిస్తున్నారని అదేవిధంగా అందరూ సిసి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.



# 8 ఇంక్ లైన్ రహదారిపై లారీల తొలగింపు

### పార్కింగ్ స్థలానికి తరలింపు

### సూర్య కథనానికి స్పందన

### హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు

గణపురం అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: బస్వరాజు పల్లి 8 ఇంక్ లైన్ రహదారిపై ఇరువైపులా లారీలను తొలగించారు. ఈనెల 27న సూర్య మినీ లో 8 ఇంక్లైన్ ప్రధాన రహదారిపై లారీల నిలిపివేత అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన సింగరేణి అధికారులు లారీ





అసోసియేషన్ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా ఉన్న లారీలను పార్కింగ్ స్థలానికి తరలించి సీరియల్ లో ఉన్న లారీలను మాత్రమే రోడ్డు పక్కన పార్కింగ్ చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా లారీలను పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. లారీలు తొలగించడం పట్ల సింగరేణి కార్మికులతో పాటు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై

# భారం మోపే కుట్రలను భగ్నం చేసిన బిఆర్ఎస్ పార్టీ

రాయపర్తి,అక్టోబర్ 30( మెజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రూ18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపాలనే కుట్ర చేసిందని ఆ ప్రయత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ భగ్నం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సిహా నాయక్ అన్నారు.ఈ ప్రయత్నాన్ని ఆపినందుకు బుధవారం మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు బానసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నర్సింహ నాయక్ మాట్లాడుతూ 18,500 కోట్లు విద్యుత్ చార్జీలు ప్రభుత్వ పెంచే కుట్రను భగ్నం చేసి ప్రజల పక్షన విజయం సాధించినందుకు సంబురాలు జరుపుకొంటు న్నామని అన్నారు.ఇది ప్రజా విజయం బి ఆర్ ఎస్ పార్టీ విజయం అని అన్నారు.రాబోయే రోజులలో ప్రజలకి ఎటువంటి ఇబ్బంది జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరోకోదనీ అన్నారు.ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని ఇంకొకసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు.






బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న, ప్రతి పక్షంలో ఉన్న ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం,ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పోగులకొండ వేణు, కర్ర రవీందర్ రెడ్డి,కుందూరు యాదగిరి రెడ్డి, కుక్కల భాస్కర్, గాదె రవీందర్ రెడ్డి, బొడ్డు రంగయ్య, ముద్రబోయిన సుధాకర్, చందు రాము,భాషబోయిన సుధాకర్, గజవెల్లి ప్రసాద్, కంది ప్రభాకర్, ఎండీ అక్బర్, చెడుపాక కుమార్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చిల్వేర్ సాయి గౌడ్, గూబ అశోక్, దేశబోయిన ఉపేందర్, చిన్నల ఉప్పలయ్య, జగన్, ఐత రవి, ఉబ్బని మధు, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు లేఖతో భయాందోళనలో నాయకులు

కాటారం, అక్టోబర్ 30, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లాలో మావోయి స్టులు విడుదల చేసిన లేక కలకలం సృష్టిస్తుంది. దళిత బంధు పేరుతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ నేతలరా ఖబర్దార్ అంటూ హెచ్చరించింది. ఈ హెచ్చరికతో కాటారం సబ్ డివిజన్ నాయకుల్లో భయభ్రాంతులకు గురవుతున్నట్లు వినికిడి. సాధారణంగా మావోయిస్టులు హెచ్చరిస్తూ కరపత్రాలు పోస్టర్లను విడుదల చేస్తూ ఉంటారు. కానీ ఈసారి మాత్రం మావోయిస్టులు ముందడుగు వేసి కొందరి రాజకీయ నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ లేఖను విడుదల చేయడం భూపాలపల్లి జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ లో ఒక్కసారిగా వాతావరణం ఏర్పడింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన దళిత బంధు పేరుతో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దళిత బంధు ఇప్పిస్తామని ఆశలు చూపి అమాయక ప్రజలను నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన రాజకీయ బ్రోకర్ లారా ఖబర్దార్ అంటూ, అమాయక ప్రజలను నుండి వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇవ్వాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి జగన్ పేరుతో లేక విడుదల చేశారు. ఈ లేఖతో పేర్లు ఉన్న నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మావోయిస్టు లేక తోనైనా అమాయక ప్రజల నుండి తీసుకున్న పైసలు వస్తాయని దళిత బంధు బాధితులు భావిస్తున్నారు.



భారత కమ్యూనిస్టు పార్టీ( మావోయిస్టు )
తెలంగాణ రాష్ట్ర కమిటీ

29/10/2024

బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో మోసం చేసిన రాజకీయ నాయకులారా ఖబర్దార్

[illegible]

జగన్
అధికార ప్రతినిధి

## కాటారంలో కబడ్డీ ... కబడ్డీ..

### ఆసక్తిగా తిలకిస్తున్న క్రీడా అభిమానులు

కాటారం, అక్టోబర్ 30, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం లో కబడ్డీ.. కబడ్డీ ఫీవర్ మొదలైంది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు రెండో రోజుకు చేరుకున్నాయి. మండలంలోని స్థానిక గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడలకు భారీ ఎత్తున జనాలు రావడంతో క్రీడాకారులలో నూతన ఉత్తేజం వచ్చి హోరాహోరీగా పోటీలు జరుగుతున్నాయి. ప్రతి జట్టు నువ్వా నేనా అన్నట్లుగా తలపడుతున్నాయి. ఈ క్రీడలను భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బొడ్డు స్మరణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ కార్యదర్శి కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, కాటారం మండల కమిటీ సభ్యుడు ఈశ్వర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఝూన్సీ రెడ్డి ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి అక్టోబర్ 30(మేజర్ న్యూస్ సూర్య ): తొర్రూరు మండల కేంద్రంలోని ఓ షాపింగ్ మాల్ ఫంక్షన్ వేదికపై నుండి కిందపడి కాలికి శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డిని బుధవారం మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు ఈ సందర్భంగా ఝూన్సీ రెడ్డి గారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని వారి గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకువచ్చి ఝూన్సీ రెడ్డి గారికి అందజేశారు ఈ సందర్భంగా ఝూన్సీ రెడ్డి గారు త్వరలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి గారితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడతామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంద సునీత యాకూబ్ రెడ్డి నకిరెడ్డి రాజిరెడ్డి గూబ అశోకు సుదగాని కుమారస్వామి గొట్టం యాకోబు రెడ్డి శ్రీనాథ్ సంతోష్ రమేష్ రెడ్డి మంద రాజు వేణు రాకేష్ ప్రవీణ్ బిక్షం రామ్ దాన్ సారయ్య మురళి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల శారదా విద్యాలయంలో ఘనంగా హరిత దీపావళి

**టపాసులు కాల్చి వాతావరణాన్ని కలుషితం చేయొద్దు**

**దీపావళి పండుగ రోజు మొక్క నాటుదాం**

**పర్యావరణాన్ని పెంపొందిద్దాం**

**మొక్క నాటి హరిత దీపావళి వేడుకలలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ**









పరకాల రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్:పరకాల పట్టణ కేంద్రంలో ప్రముఖ విద్యాలయం అయిన శారదా విద్యాలయం లో ముందస్తు దీపావళి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మార్కసత్యనారాయణ పాల్గొని పచ్చని చెట్లు, ప్రకృతి మధ్య "హరిత లక్ష్మి దేవీకి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణునితో కలిసి సత్యభామ నరకాసురుజ్య వధించిందని మంచి, చెడు మీద సాధించిన విజయానికి చిహ్నంగా అందరూ దీపాలు వెలిగించి పండగ చేసుకుంటారని అదే దీపావళి పండగ అయింది అన్నారు. దీపావళి రోజున మనం టపాసులు పేల్చ వాతావరణాన్ని కలుషితం చేయకుండా ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ రోజు పండుగను పురస్కరించుకొని ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ తరువాత ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలి



## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందుతున్న ఆర్.ఎస్.ఐ ఏ.నరహరి ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ముందుగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ తరువాత ఏమి చేయాలి అనే దానిపై ముందస్తుగా అందరు ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి.ముందస్తు ప్రణాళిక లేనిచో మానసికంగా ఏన్నో సమస్యలు వచ్చే అవకాశము ఉంటుంది అని తెలిపారు. మనము ప్రతి రోజు ఏదో ఒక పని చేయటము వలన మనము ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని తెపినారు. రిటైర్మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని.ఇక ముందు మీకు ఎలాంటి సమస్య వచ్చినా మాతో సంప్రదించండి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయప్రతాప్,ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐలు పుల్లారావు, శేఖర్, సునంద,మౌనిక సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్**

**- నేరెళ్లలో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో ప్రజలకు హక్కులపై అవగాహన**

**- పాల్గొన్న తహసీల్దార్ సురేష్ కుమార్ ఇతర శాఖల అధికారులు**

**- దళితులు సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్న ఎమ్మార్వో**

కమలాపూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై దళితులు,మహిళల రక్షణ కోసం ఏర్పడిన చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ అన్నారు. బుధవారం కమలాపూర్ మండలంలోని నేరళ్ళ గ్రామంలో తహసీల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ, దళితుల రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందించినప్పటికీ నేటికీ కూడా అనేక చోట్ల దళితుల మీద దాడులు, దౌర్జన్యాలు,హత్యలు, అత్యాచారాలు,వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కొంతమంది పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా స్టేషన్ బెయిలు ఇస్తూ నిందితులకు సహకరిస్తూ నీరుగారుస్తున్నారని స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా బాధితులకు సత్వర న్యాయాన్ని అందించి పరిహారాన్ని సకాలంలో అందజేయాలని కోరారు. తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలోని దళితుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చట్టాల పట్ల యువత ఎక్కువగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ హక్కులను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఆకుల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు గోల్కొండ సదానందం, డిబీఫ్ జిల్లా కార్యదర్శి మోరే ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ ముప్పు నరసయ్య, నాయకులు కోడేపాక రాజయ్య,చెలుపాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకో లేక రైతు ఆత్మహత్య



తొర్రూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన రైతు పందల వెంకటేశ్వర్లు అనే రైతు పండించిన పంట సరిగా పండక గిట్టు బాటు ధర రాక చేసిన అప్పులు కట్టలేక మనస్తాపని కి గురై మనోవేదన తో మంగళవారం గడ్డి మందు తాగి నాడు చూసిన వాళ్లు హన్మకొండ .హాస్పిటల్ కు తరలించ గా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినా డు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

## మండల విద్యాశాఖ అధికారి

## మహంకాళి బుచ్చయ్య





తొర్రూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ మున్సిపాలిటీ పరిది లోని స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను మరియు మున్సిపాలిటీ పరిధిలో దుబ్బ తండలో గల గౌడ్ డిఎన్టిపిఎస్ దుబ్బ తండ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు డి ఎన్ టి పి ఎస్ దుబ్బ తండా ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్పి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కత్తుల రేణుక కు సర్దార్

## వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):-మంద కృష్ణ మాదిగ ఉద్యమంలో గత 10 సంవత్సరాలుగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుకచేసిన సేవలను గుర్తించి హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారంను హైదారాబాద్ లో త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుకకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు ద్రైద వెంకన్న కుటుంబానికి అదే విదంగా ఈరోజు ఇంత స్థాయికి ఎదగడానిక అవార్డు తీసుకోవడానికి నా ఉద్యమ గురువు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులు మాక్ డ్రిల్స్







మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య:-శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా సివిల్ పోలీసులు, ఆర్మడ్ రిజర్వ్(ఏఆర్)పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎలా స్పందించాలో ప్రదర్శన నిర్వహించారు. హింసాత్మక సంఘటన జరిగితే, గుంపును నియంత్రించడానికి పోలీసులు ఎలా మొదటి హెచ్చరిక చేస్తారో చూపించారు. హెచ్చరిక వినకపోతే, వారు మేజిస్ట్రేట్ అనుమతితో బాష్పవాయువు ప్రయోగిస్తారు, తమను తాము రక్షించుకోవడానికి లాఠీ చార్జ్ చేస్తారు, ఆపై అగ్నిమాపక శాఖ వాటర్ ఫిరంగిని ప్రయోగించి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి గాలిలో పిచికారీ చేసింది, ఇవన్నీ మాక్ డ్రిల్ సమయంలో ప్రదర్శించబడుతుంది. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను అణిచివేసేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఉపయోగపడతాయ్ అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు . జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని ఎస్పీ ప్రకటించారు. అలాగే అల్లర్లు సృష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తరచు ఇలాంటి 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ నిర్వహించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# కేసముద్రంలో వివిధ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని ప్రయాణికుల విన్నపం



## రైల్వే స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం అందజేత

కేసముద్రం,అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగ ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల ప్రజలు కేసముద్రం రైల్వే స్టేషన్ లో పలు రైళ్ల హాల్టింగు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కేసముద్రంలో కోణార్క్, నాగర్ సోల్,సాయి నగర్ షిరిడి ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరుతూ రైల్వే స్టేషన్ మాస్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ప్రతిరోజు కృష్ణ ఎక్స్ ప్రెస్ చాలా ఆలస్యంగా వస్తుందని, ఫలితంగా రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు, ఉపాధ్యాయులు పడిగాపులు గాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రైల్వే ఉన్నత అధికారులు వెంటనే స్పందించి కేసముద్రం రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ ప్రెస్, నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్, సాయి నగర్ షిరిడి ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించి కేసముద్రం నుండి ప్రయాణించే వివిధ గ్రామాల ప్రజలు, ఉపాధ్యాయుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి, కొమ్ము రాజేందర్,భాస్కర్ రెడ్డి,భాస్కర్,పార్వతి, జ్యోతి తో పాటు పలువురు ప్రయాణికులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు

### రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### వెంకటేశ్వర్ల పల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి





పరకాల రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్:రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని అన్నదాతలు దళారులను నమ్మి మోస పోకూడదని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. బుధవారంనడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కెటాయించిన సెంటర్ లో మాత్రమే విక్రయించాలి అలాంటప్పుడే ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు 500/- రూపాయల బోనస్ వర్తిస్తుంది. దళారులను నమ్మి విక్రయించి మోసపోకూడదు అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి సొసైటీ డైరెక్టర్ బద్దిపడకు శ్రీలత-తిరుపతి రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యార రఘు, సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవిందర్,సీనియర్ నాయకులు ఎరుకల అంజిరెడ్డి, పెండ్యాల విక్రం రెడ్డి, చెరుకుపల్లి రామచంద్రారెడ్డి, చెరుకుపల్లి సమ్మిరెడ్డి, చెరుకుపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పాక పోచయ్య, ఆకుల రాజు, ఎరుకల అనంతరెడ్డి, గునిగంటి సదానందం, కారోబార్ వంగ రవీందర్, గ్రామ రైతులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, చెరుకుపల్లి రామిరెడ్డి, చిప్ప రాజేందర్, పెగడసమ్మయ్య, సెంటర్ ఇన్చార్జీలు పెండ్యాల మహేందర్ రెడ్డి, పెగడ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బదిలీ వీడ్కోలు పలికిన జర్నలిస్టులు



డోర్నకల్ అక్టోబర్ 30: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మున్సిపాలిటీ కమీషనర్ నరేష్ రెడ్డి డోర్నకల్ నుండి మరిపెడ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్తున్న క్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి ని శాలువాతో సత్కరించిన జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సాక్షి టీవీ సీనియర్ రిపోర్టర్ గండి సీతారాం,లయన్స్ క్లబ్ పూర్వ జోన్ చైర్మన్ విత్తనాల సుధాకర్,ఐ న్యూస్ రిపోర్టర్ నవీన్,దిశా రిపోర్టర్ కృష్ణ , మాజీ ఎంపీటీసీ వాసు, కాంగ్రెస్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల వర్గీకరణ ఎవరు అడ్డు పడ్డ ఆగదు

### ఎంఆర్‌పీఎస్ ఎం ఎస్పీ జిల్లా,ఇంచార్జి జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ



కొత్త గూడ, అక్టోబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం లో ఎం ఆర్ పీ ఎస్ మండల కమిటీ ఆవిర్భావించడం జరిగింది ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిధిగా ఎం ఆర్ పి ఎస్ %ఢ% ఎం ఎస్ పి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పాల్గొ ని మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ నేత్రుత్వం లోని ఎంఆర్పిఎస్ వివిధ రూపాల్లో చేసిన పోరాటల కారణం గా అంతిమంగా దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్ట్ వర్గీకరణ జరపాలంటూ తీర్పు ఇచ్చినప్పటికి నేటికీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ దిశగా చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అని గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ధ్వజమెత్తారు. కొత్తగూడ మండల కేంద్రం లో సమావేశం లో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అప్పటి టిడిపి ప్రభుత్వం దేశం లోనే మొట్టమొదటి సారిగా ఎస్సీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ అవకాశలను కల్పించిందని, దీనిని జీర్ణించుకోలేని ఆనాటి కాంగ్రెస్ పార్టీ పెద్దలు కొందరు తమ రాజకీయ లబ్ది కొరకు పార్టీ లోని మాలలను ఉసిగొల్పి కోర్ట్ ద్వారా స్టే ఆర్డర్ తెప్పించకొని వర్గీకరణ జరగకుండా అడ్డుకొని మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్యా ఉద్యోగఅవకాశలుదక్కకుండా,తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర శాసన సభలో ఎస్సీ వర్గీకరణ ను అమలుచేయడం లో తెలంగాణ దేశం లో మొదటి రాష్ట్రం గా ఉంటుందని, కొత్త గా చేపట్టారు బోయే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వర్గీకరణ ప్రకారమే జరుగుతుందని నిండు శాసన సభ సాక్షిగా ప్రకటించారని. ఇప్పుడేమో వర్గీకరణ ఊసే లేకుండా పోయింది తెలంగాణ రాష్ట్రము లో కొంతమంది మాల స్వార్ధ పరులు తెలంగాణ ప్రభుత్వలో ఎమెల్యే యం పి లు గా ఉంటు ఎస్సిల వర్గీకరణ కు అడ్డు పడుతున్నారు సీఎం రేవంత్ రెడ్డికి మేము ఒక్కటే అడుగుతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేయకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన తీర్పు ను అమలు చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చెయ్యాలి. లేకపోతే రాష్ట్రము లో మరో యుద్ధం మే అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఎం ఎస్ పి జిల్లా అధికారప్రతినిధి మీడిత పెల్లి యాకయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ, విహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు చెలగొల్ల వెంకటేశ్వర్లు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షురాలు ఎం డి రజియా ఎం ఎం ఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ,ఎం ఎం ఎస్ అధికారప్రతినిధి ఇనుగుర్తి మణెమ్మ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా నాయకుడు కంది పాటి బిక్ష పతి మాదిగ, ఈదురి సైదులు కొంరే రమేష్, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, బాల్య శంకర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ గంగారం మండలఅధ్యక్షు దార చిరంజీవి మాదిగ, మెంతిని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### పాక్స్ ఎరువుల కేంద్రాన్ని (సబ్ సెంటర్) ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### పలువురు కుటుంబాలకు పరామర్శ

### పార్టీని బలోపేతం చేసే బాధ్యత మీరు తీసుకోండి అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా

బయ్యారం అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటించారు. బయ్యారం మండలంలోని గంధం పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సహకార సంఘం సబ్ సెంటర్ ను సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎరువుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. అలాగే గంధం పల్లిలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘా అధ్యక్షులు చింతనూరు భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర దుర్గ రావులను భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గౌడ కుల పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే కనకయ్య ఘనంగా సన్మానించారు.అనంతరం బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 19 కల్యాణ లక్ష్మి చెక్కులను ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య గారి చేతుల మీదగా అందించారు. అలాగే బయ్యారం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ముల్పూరి సత్యనారాయణ (చంటి) గారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గారు పరామర్శించారు. అనంతరం చంటి గారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తపేట గ్రామంలో ఇటీవలే మరణించిన మరికంటి శేఖర్ గారి దశ దిశ కర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మండల కేంద్రంలో స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ అమలుపరిచే పథకాలన్నీ ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని, పార్టీని కష్టపడి బలోపేతం చేసే బాధ్యత మీరు తీసుకోండి అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య , డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, చాగర్లమూడి భాస్కర్, జిల్లా పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ , రాసమళ్ళ నాగేశ్వరావు ,తమ్మిశెట్టి వెంకటపతి , రెవెన్యూ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కలిసిన చైర్మన్ వైస్ చైర్మన్

తొర్రూర్ అక్టోబర్ 30 మేజర్ (సూర్య ) పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరాజేందర్ రెడ్డి ఇటీవల షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదం జరిగి గాయపడి హైదరాబాద్ బంజారా హిల్స్ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.హైదరాబాదు లో ఉన్న ఝాన్సీరాజేందర్ రెడ్డి ని తొర్రూర్ మున్సిపల్ చైర్మన్, మంగళ పెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జి నుగు సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, భూసాని రాము వెళ్లి కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసు కొని తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చించినామని అన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే

## టియు డబ్ల్యూ జే (ఐ జే యు) లక్ష్యం



గూడూరు, అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు.గూడూరు, నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లో బుధవారం వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యూ జే ఐ జే యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు. టియు డబ్ల్యూజే (ఐజేయు) గూడూరు మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య, మండల సహాయ కార్యదర్శిఎండి యాకూబ్ అలీ, సదువాల వీరస్వామి, నవనీత్, వెంకటేష్, భూక్య నరసింహ ,బానోత్ నరసింహ, రవీందర్, యాకుబ్ పాషా, రాకేష్ పాల్గొన్నారు.

### తప్పించుకున్న బాలున్ని కన్న తల్లికి అప్పగింత

### మొగుళ్ళపల్లి మండలంలో ఘటన

### మానవత్వం చాటుకున్న ఎస్సై బి అశోక్



మొగుళ్లపల్లి అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య ) పాఠశాల నుంచి తప్పించుకున్న విద్యార్థిని మానవత్వంతో మొగుళ్ల పల్లి ఎస్ఐ బి అశోక్ తన తల్లికి బాలున్ని అప్పగించిన సంఘటన మొగుళ్ల పల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే బుధవారం ఉదయం మోట్లపల్లి గ్రామం లో బాలుడు తిరుగుతూ ఉన్న క్రమంలో లిఫ్ట్ అడిగి మొగుళ్లపల్లి రాగ పిల్లవాడి విధానాన్ని గమనించిన మంగళపల్లి శ్రీనివాస్ చూసి ఆ బాలున్ని వివరాలు అడిగారు. ఆ బాలుడు స్కూల్ నుంచి పారిపోయి వచ్చానని తెలపగా వెంటనే మొగులపల్లి ఏ ఎస్ ఐ వెంకట రత్నంకు సమాచారం ఇవ్వడంతో , మొగుళ్ల పల్లి ఎస్సై బి అశోక్ స్పందించి వివరాలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో అయన ఆదేశాల మేరకు వివరాలు సేకరించగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని విద్యోదయ హై స్కూల్ కు చెందిన ఆరో తరగతి విద్యార్థి మాటూరి అక్షిత్ కుమార్ గా గుర్తించారు. ఈ బాలుడిది గ్రామం, కొలనూరు ఓదెల మండలం , పెద్దపల్లి జిల్లా, అని తెలిపారు. బాలుని అడగగా హాస్టల్ నుండి పారిపోయి వచ్చానని చెప్పడం తో తన తల్లికి సమాచారం అందించడంతో ఆమె పోలీస్ స్టేషన్కు రాగా ఆ బాలున్ని తన తల్లికి అప్పగించి మానవత దృక్పథం చాటుకున్నారు పోలీసులు. తన కొడుకును తన దగ్గరికి చేరడం పట్ల ఆమె ఎస్సై తోపాటు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దీపావళి.. జాగ్రత్తలతో ఆనందకేళి

### పొగతో శ్వాస సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం

### పలు జాగ్రత్తలతో ప్రమాదాల

### భారి నుంచి బయటపడే అవకాశం

### ప్రతి మండలంలో అందుబాటులో 108 సిబ్బంది

### 108 రాష్ట్ర ఆపరేషన్స్ హెడ్ ఖలీద్



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):-దీపావళి అంటే పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎంతో ఆనందకరంగా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ టపాసులు కాల్చుతూ.. మిఠాయిలు పంచుకుంటూ స్నేహితులు, కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతూ ఉంటారు. ఇట్టి దీపావళి అందరి ఇళ్లల్లో ఆనంద కేలి కావాలంటే పలు జాగ్రత్తలు తప్పక అవసరమని 108 రాష్ట్ర ఆపరేషన్స్ హెడ్ ఖలీద్ సూచిస్తున్నారు. టపాసుల వలన వచ్చే పోగ వల్ల శ్వాసకి సంబంధించిన కేసులు సగటుకంటే అధికంగా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఉబ్బసం వంటి శ్వాస సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు వారి పరిసరాల విషయంలో తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలని, అధికంగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు అని సూచించారు. టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులను ధరించాలని, కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని, చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కన ఉండేలాచూసుకోవాలని, అంతేకాక కంటి అద్దాలు, మాస్క్ ధరించాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగిన లేదా కాలిన గాయాలు అయినా వెంటనే 108 ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారంను అందించాలని కోరారు. కాలిన గాయాల పైన సాధారణ చల్లగా ఉండే నీరు 10 నుండి 20 నిమిషాల వరకు పోయాలని, శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పి ఉంచాలని, కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ రాయాలని సూచించారు. ప్రతి మండలంలో అందుబాటులో సిబ్బంది దీపావళి పర్వదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలో 108 సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా వెంటనే 108 కి ఫోన్ చేసి సమాచారంను అందిస్తే వెంటనే ఘటన స్థలానికి వెల్లి ప్రథమ చికిత్సను అందిస్తూ దగ్గరలోని ఆసుపత్రికి క్షేమంగా తరలిస్తాము. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

# ఛాంబర్ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తా





### నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా

### అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ కు సత్కారం

తొర్రూరు అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య )చాంబర్ ఆఫ్ కామర్స్ తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు భరోసా ఇచ్చారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరుకు మూడు రోజుల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాదర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ ఘన విజయం సాధించగా వారిని అభినందించారు. మచ్చ సురేష్ తో పాటు కార్యవర్గ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఎమ్మెల్యేతో పాటు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేష్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛాంబర్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామని తొర్రూరులో వ్యాపార రంగం ఇంకా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. వ్యాపారుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేవూరి శ్రీనివాస్, వనమాల ప్రకాష్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ రాజమహేంద్ర నాయక్



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): తనిఖీలో భాగంగజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ల కిట్ బాక్స్ లను, స్టేషన్ లోని రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలను చేశారు.ఈ సందర్భంగాడీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులపట్ల మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. పోలీస్ గౌరవాన్ని కాపాడాలని, ఫిర్యాదుదారులకు తగు న్యాయం చేయాలని, సూచనలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ,సీఐ వేణు,ఎస్సైలు వినయ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శిక్షణా కార్యక్రమం





కమలాపూర్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శిక్షణా కార్యక్రమం కమలాపూర్ మండల ప్రత్యేక అధికారి రాం రెడ్డి, కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు సంబంధించిన ప్రజలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వారి ప్రాతినిధ్యం ఎంత మేరకు ఉంది, వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో పూర్తి సమాచారాన్ని సేకరించి తగిన ప్రణాళికలు రచించి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వారికి అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశంతో, కొత్త అవకాశాలను కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని నిశ్చయించిందని, అందులో భాగంగానే మంత్రి మండలి నిర్ణయం ప్రకారం తెలంగాణ శాసనసభ ఫిబ్రవరి 4, 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై తీర్మానం కూడా చేసిందన్నారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే యొక్క మార్గదర్శకాలను సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు, అంగన్వాడి టీచర్లకు, మహిళా సంఘానికి సంబంధించిన వివో లకు వారు అవగాహన కల్పించారు. ఈ సర్వేలో భాగంగా ప్రజల యొక్క వాస్తవ పరిస్థితులను, వారి యొక్క స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వారి వాస్తవ పరిస్థితులను మాత్రమే పొందుపరచాలని సూచించారు. ప్రభుత్వం ఈ సర్వేను 60 రోజుల లోపు పూర్తిచేయాలని ఆదేశించిందని కావున సిబ్బంది ఆ కాల పరిమితి ప్రకారం సిద్ధంగా ఉండి సర్వేను పూర్తి చేయాలన్నారు.
ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘానికి సంబంధించిన వివో లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచకుండా పోరాడిన ఘనత బిఆర్ఎస్ పార్టీది



### పోరాటం ఫలించడంతో

### తూర్పు లో బిఅర్ఎస్ పార్టీ సంబురాలు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్30 మేజర్ న్యూస్(సూర్య)విద్యుత్ ఛార్జిల పెంపుదల ఆలోచన ప్రతిపాధనల తిరస్కరణ సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం వరంగల్ తూర్పు లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో సంబురాల నిర్వహించారు. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు ఉచిత కరెంట్ పథకం అని తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల పై 18,500 కోట్ల భారన్ని మోపాలని చూసింది. ఇలా చార్జీలు పెంపునకు వ్యతిరేకంగా పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ అర్సీ ని కేటీఆర్ విద్యుత్ బిల్లులు పెంచకుండా ఒప్పించారు. అంతేకాకుండా అనేక కళ్ళబోళ్ళు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పై విద్యుత్ భారం పడకుండా బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షన కొట్లాడే పార్టీ అని పేద ప్రజలకు ఏ ఒక్క చిన్న హాని జరిగిన పేదల తరపున పోరాడుతాం, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను బలంగా వినిపిస్తామని అని నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి,టి. రమేష్ బాబు, కుందారపు రాజేందర్,డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు,యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం విరమించుకోవాలి

### జిల్లా కలెక్టర్,విద్యుత్ ఎస్ ఈ,

### తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత



కేసముద్రం, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయఆవరణలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటు విరమించుకోవాలని కోరుతూ కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీ వాసులు బుధవారం జిల్లా కలెక్టర్, విద్యుత్ ఎస్ ఈ, మండల తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చైతన్య నగర్ కాలనీ వాసులము,గత40 సంవత్సరాల క్రితం ఏర్పడిన మా కాలనీలో సుమారుగా 1000 మంది జనాభా నివసించుచున్నట్లు తెలిపారు. ఈ కాలనీకిఆనుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తహశీల్దార్ కార్యాలయము,యం.పి.డి.ఓ. కార్యాలయాలు,మహిళ సాధికారిక భవనం, రైతు వేదిక ఉన్నాయని,మాకు తెలిసిన సమాచారము ప్రకారము మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణములో ఉన్న ఖాళీస్థలంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మంజూరు చేసినట్లు తెలిసిందని పేర్కొన్నారు. నిత్యం జనసంచారముతో రద్దీగా ఉండే ఈ ఆవరణములో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేసినట్లయితే విద్యుత్ పరికరాలు, కరెంట్ తీగలతో ఎప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదనీ,ఈ ఆవరణము చుట్టూ జనవాసాలు ఉన్నాయనీ, విద్యుత్ సబ్టేషన్ ఏర్పాటు వల్ల మాకు అనేక ఇబ్బందులు, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. అంతేగాక యం.పి.డి.ఓ., తహశీల్దార్ కార్యాలయాలలో వినతులు, నిరసనలు తెలపడానికి వచ్చే వారు సైతం సబ్ స్టేషన్ ప్రక్కనే ఉండడం వల్ల ఆత్మహత్యలు చేసుకుంటాము అనే బెదరింపు దోరణీలు కూడా ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్ ను తహశీల్దార్ కార్యాలయములో కాకుండా వేరే చోట ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు భూమి ఉండాలి కాబట్టి ఇట్టి నూతన సబ్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటు చేయకుండ నిలిపివేయలని కోరుతూ సంబందిత అధికారులకు వినతిపత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి, టీఎంఆర్పిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందుల సంజీవ,వీహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రామకృష్ణ, బిర్రు సాంబయ్య, మురళీ, శ్రీను, నవీన్,ప్రేమ్,సతీష్,యాకయ్య,నాగయ్య, భరత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాను కు రిమాండ్

మొగుళ్ల పల్లి అక్టోబర్ 30 మేజర్ న్యూస్( సూర్య) ఓ అమ్మాయిని మోసం చేసిన కేసులో ఆర్మీ జవాన్ ను రిమాండ్ కు పంపినట్లు చిట్యాల సిఐ మల్లేష్ తోపాటు మొగుళ్ల పల్లి ఎస్సై బి అశోక్ తెలిపారు. మొగుళ్లపల్లి .మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన నేర్పటి రణధీర్ ఇండియన్ ఆర్మీ లో జవాన్ గా జమ్మూ కాశ్మీర్ లో ఉద్యాగం చేస్తున్నాడు. ఈ క్రమంలో చిట్యాల మండల%శీ%లోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయి నీ పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి గత 3 సంవత్సరాలుగా నమ్మించి శారీరకంగా వాడుకొని మోసం చేసిన కేసులో అతన్ని కోర్టు కి పంపి రిమాండ్ చేసినట్టు చిట్యాల సీఐ మల్లేష్ అన్నారు. ఆయన వెంట మొగుళ్ళ పల్లి ఎస్ ఐ బి అశోక్ పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ముమ్మర ఏర్పాట్లు



కేసముద్రం, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నవంబర్ 2 నుండి 4వ తేదీ వరకు నిర్వహించు ఎస్ జీ ఎఫ్ రాష్టస్థాయి 68వ, అండర్ 17 ఇయర్స్ బాల,బాలికల బాస్కెట్ బాల్ పోటీల నిర్వహణకు ముమ్మర ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో కొనసాగుతున్న పనులను నిర్వహకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎఫ్ నిర్వహకులు,కేసముద్రం స్టేషన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. రాజు, కల్వల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్,పీడీలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడిపల్లి ఐలయ్య, డి. విజయ్ చందర్,డి.సునీల్, ముదిగిరి సదయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,సింగారపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్



కేసముద్రం,అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,అదేవిధంగా పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ అన్నారు. బుధవారం మానుకోట బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కార్యదర్శి గోవిందు సుదాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది అతిథి అధ్యాపకులు చాలీ చాలని వేతనాలతో పేద మధ్య తరగతి విద్యార్థుల కు విద్యా బోధన చేస్తున్నా రని, కళాశాలలు ప్రారంభమై 5 నెలలు గడుస్తున్నా ఇంతవరకు వేతనాలు విడుదల చేయలేదని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనా లను చెల్లించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా నెలకు రూ. 42 వేల వేతనం చొప్పున సంవత్సరం మొత్తం ఇచ్చే విధంగా అమలు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 19 మంది అతిథి అధ్యాపకులు సుమారుగా 11 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఇప్పటి వరకు రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీతక్క, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లను గాంధీ భవన్ లో కలిసి విన్నవించు కోవడం జరిగిందన్నారు. కోదం డరాం, తీన్మార్ మల్లన్న సలహా మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల జీవితాలు కాపాడాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లాలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు ధర్మారపు సధాకర్,రాంప్రసాద్, నిమ్మల ప్రేమ్ శేఖర్, నాగేశ్వర్ రావు,సృజన, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో కాడెడ్లు మృతి



కురవి అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):పిడుగు పాటుతో కాడెడ్లు మృతి చెందిన సంఘటన కురవి మండలం మోదుగుల గూడెం పరిధిలోని జుజూర్ తండా లో బుధవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జుజూర్ తండా కు చెందిన రైతు హేమ సుందర్ కు చెందిన రెండు కాడెద్దులు వ్యవసాయ పొలంలో మేత మేస్తున్న క్రమంలో పిడుగుపాటుకు గురై కాడెద్దులు అక్కడిక్కడే మృతి చెందాయనిఅన్నారు. విగత జీవులుగా పడి ఉన్న ఎద్దులను చూసి రైతు హేమ సుందర్ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎద్దుల విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు.

### ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి- డా.నిషాంత్



కురవి,అక్టోబరు 30, మేజర్ న్యూస్ (సూర్య):ఫిజియోథెరపీ క్యాంపు ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరపిస్ట్ డా.నిషాంత్ అన్నారు.బుధవారం కురవి మండల కేంద్రం ఎంఈఓ కార్యాలయంలో ఫిజియోథెరపీ క్యాంపును ఏర్పాటు చేశారు.దివ్యాంగులు విద్యార్థి, విద్యార్థినీలు(0నుండి 18సం") వున్న పిల్లలు ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రతి బుధవారం క్యాంపునిర్వహించ బడుతుందని పిల్లలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు.కాళ్ళు చేతులు వంకర గా ఉన్న పేషెంట్ల కు (ఆర్థోపెడిక్ ,సెరిబ్రెల్ పాల్సి), ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలోఐఇ ఆర్పిలువీరేందర్,మంగీలాల్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### నవంబర్ 06 నుంచి కులగణన

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్



కొత్తగూడ, అక్టోబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్రం లో జనగణన,కులగణన జనాభా లెక్కలు రిజర్వేషన్లు సంక్షేమ పథకాలు రాజకీయ నేపథ్య వివరాల సేకరణ నవంబర్ 06 నుంచి కులగణన ప్రారంభం కానుంది దీనికి సంబంధించిన ప్రశ్న వాలిని ప్రభుత్వం విడుదల చేసింది 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుభంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలుఖరారుచేశారు.కావున రాష్ట్రం లో ఉన్నటువంటి ఆదివాసీ తెగలు తమ అస్తిత్వం నీ కాపాడుకోవడం కోసం ఏ తెగ ఆ తెగ గుర్తింపు కోసం గోండు కోయ తెగలకు అనుబం ధంగా ఉన్న నాయక పోడ్ ,గుట్ట కోయ ,డోలి కోయ లాంటి ఉప తెగలు జనాభా కులగణన లేకల్లో తప్పని సరి పాల్గొనాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ పిలుపు నిచ్చారు.గోత్తి కోయ గా పిలవబడుతున్న గుట్ట కోయలను గుట్ట కోయ గా , గొండ్ హార్డీన్ లో ఉన్న నాయక పో తెగని నాయక పోడ్ తెగ గానే గుర్తించాలి జనాభా కులగణన లో లెక్కించాలి ఈ బాధ్యత ఆదివాసీ సంఘాలు , ఆదివాసీ ఉద్యోగ సంఘాలు మరియు అధికారులపై ఆధార పడి ఉందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు.

## ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటాలు ఆగవు

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యావ్యవస్థ

### విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం విఫలం

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ సూర్య:ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటాలు ఆగవని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. బుధవారం బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని మాయమాటలు చెప్పారన్నారు. విద్యార్థి యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారని, విద్యార్థులు చేసిన కృషిని కాంగ్రెస్ నాయకులు మర్చిపోయారని గుర్తు చేశారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నా ఆయన దగ్గరే విద్యాశాఖ కూడా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అన్నారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరుగుతున్నా




కాంగ్రెస్ నాయకులకు విద్యార్థుల గోస పట్టడం లేదన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనమని మండిపడ్డారు.తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగ%శీ%పై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జక్కుల భానుప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్ , మాలోతు రాజ్ కుమార్, మాలోతు శ్రీనివాస్, పాలక్ లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టియుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యం



### జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్

### రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్,వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్

కేసముద్రం, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడం తో పాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లో బుధవారం వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో చిత్తనూరి శ్రీనివాస్, బండి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యు జె ఐ జె యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యు జె ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని,ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను,జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్,గాడి పల్లి శ్రీహరి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే సభ్యులు వేల్పుల రాజేష్ యాదవ్, దూదికట్ల రామాచారి బందారు మధు,శాగంటి శ్రీనివాస్, పిన్ని రాము, కందుకూరి రాజుచారి, గంధసిరి యాకంబ్రం, మారపాక జగన్, మంద విక్రమ్, చలమల్ల కిరణ్, తాదూరి ఉమేష్, చలమల్ల బాలకృష్ణ, బోడ ప్రశాంత్, ఎర్రం శ్రీరాములు, మిట్టగడుపుల మహేందర్, కాసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వర్ధన్నపేట.అక్టోబర్30(మేజర్ న్యూస్ సూర్య)హైద్రాబాద్ సచివాలయంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆధ్వర్యములో రెవెన్యూ మంత్రి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి చోటో బాయ్,వరంగల్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట సీనియర్ నాయకులు ఎండి వలిపాష,ల్యాబర్తి మాజీ ఎంపీటీసీ సురారాపు నిరంజన్,వర్ధన్నపేట ఎస్సీ విభాగం మండల అధికార ప్రతినిధి కంధికా ఏళ్లస్వామి,ఎస్సీ సెల్ మండల నాయకులు దుపెల్లి స్వామి

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



గీసుగొండ అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో కామగోని ఎల్లమ్మ,మేకల చేరాలు అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర కార్యదర్శి ల్యాదళ్ల సుదర్శన్ పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో మద్దెల కనకయ్య,కొక్కెర కొండ కిరణ్, నాగనబోయిన మల్లయ్య,బండారు రవి ,నాగనబోయిన రాజు, పోతురాజు సాంబయ్య, అల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు కట్కూరి



పరకాల రూరల్ అక్టోబర్ 30 మేజర్ న్యూస్: పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి దీపావళి సందర్భంగా పరకాల మండలం 10 గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జనహృదయనేత శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మళ్లీ వచ్చే దీపావళి పండుగ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు వెళుతుంది అంటే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలేనని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరకాల మండల శాఖ తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు 10 గ్రామాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల ధాన్యం కొనుగోలు

**26లక్షలతో ఉడాయింపు**

**తప్పించుకు తిరుగుతున్న నిందితుడు రిమాండ్**

**అశోక్ లేలాండ్ వాహనం సీజ్**

**రెండేళ్ల తర్వాత కేసును చేధించిన**

**కురవిఎస్ఐ గండ్రాతి సతీష్**

**కురవి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత రైతులు**

**న్యాయం జరుగుతుందని సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన భాధిత రైతులు**

**అభినందించిన డిఎస్పీ తిరుపతిరావు సిఐ సర్వయ్య**



కురవి అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):గత రెండు సంవత్సరాలు క్రితం కురవి మండల పరిధిలోని పెద్ద తండా, స్టేషన్ గుండ్రాతి మడుగు, చోలా తండా, బంచరాయి తండాహాలితోపాటు మరికొన్ని గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు వ్యాపారం చేసేవాడు.ఈ క్రమంలోనే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గిరిజన రైతులను నమ్మబలికి గత రెండు సంవత్సరాల క్రితం సుమారు 50 మంది రైతులు దగ్గర 26 లక్షల రూపాయల వడ్లు కొనిహాని తాలూకు సొమ్మును రైతులకు ఇవ్వకుండాహారైతులను మోసం చేసి సొంత ఊరు నుండి భార్య పిల్లల తో ఉడాయించారు.మోసపోయిన రైతుల్లో ఒకరైన బట్టు లచ్చు చోళ్ళ తండా వాసి 2022లో కురవి పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.అతని పిర్యాదు మేరకు బాధవత్ శంకర్ తండ్రి (రాజు) పొలంపల్లి తండా వాసిపైహాచీటింగ్ కేసు నమోదు చేశారు.పోలీస్ వారికీ దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నహాబాదావత్ శంకర్ ని రెండు సంవత్సరాల అనంతరం విశ్వసనీయమైనహా సమాచారం మేరకు ఇతర రాష్ట్రంలో తల దాచుకున్న బాధవత్ శంకర్ ని పట్టుకొని అతని దగ్గర నుండి అశోక్



లేయలాండ్ వాహనం జప్తు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు. పెండింగ్ కేసును చేధించిన కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ ను ఆయా గ్రామాల ప్రజలు భళా సతీష్ సార్ భళా అంటూ అభినందించారు.దీనితో దాదాపు 10 గ్రామాల రైతులు తమకు ఎంతో కొంత న్యాయం జరుగుతుంది అని ఆనందోత్సాహాలతో మునిగి తేలారు.రెండు సంవత్సరాలు గా తప్పించుకొని తిరుగుతున్న బాధవత్ శంకర్ ని అరెస్ట్ చేసిన కురవి పోలీస్‌లకు తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు.రెండు సంవత్సరాలు గా పెండింగ్ లో వున్న కేసును చేదించిన కురవి ఎస్ ఐ.గండ్రాతి సతీష్, హెచ్.సి.ఉపేందర్, పి.సి.బి.రమేష్ లను మహబూబాబాద్హాడి ఎస్పి తిరుపతి రావు మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య అభినందించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగళి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకుందాం

**పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి.**

కొత్తగూడ అక్టోబర్,30 (మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తగూడ మండల పరిధిలోని వివిధ పాఠశాలలు పింగళి శ్రీపాల్ రెడ్డి మద్దతుగా ఉపాధ్యాయుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సినహా డిఏలను వెంటనే చెల్లించాలని. పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే మంజూరు చేయాలని,కెజిబివి పాఠశాల ఉద్యోగులకు మినిమం స్కేల్ వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీచర్ యం ఎల్ సి ఓటర్ నమోదులో భాగంగా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్ప చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి సువర్ణ పాక క్రిష్ణ,



రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం బాబురావు , కార్యదర్శి వాసం పాపయ్య, జిల్లా కార్యదర్శి పెనక రామస్వామి, మండల అసోసియేషీట్ అధ్యక్షుడు జాడి ప్రభాకర్, ఆలూరి శంకరయ్య సంఘం ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు..

## నాసిరకం తయారి షాపులను గుర్తించి సీజ్ చేయాలి





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో వెంకట్రామా దియేటర్ ఎదురుగా ఉన్న మిఠాయ్ పొట్లం షాపులో నాసిరకం జ్యూస్, స్వీట్లు, డ్రైఫ్రుట్స్ ని మ్యానిపేక్షర్ డేట్ అయిపోయినహావాటిని అమ్ముతుండగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగంధర్ ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ మాట్లాడుతూ మ్యానిపేక్షర్ డేట్ అయిపోయిన వాటిని అమ్ముతున్న మిఠాయ్ పొట్లం షాపును సిజ్ చేయాలనీ వారు డిమాండ్ చేశారు రెండు రోజుల క్రితం ఒక కుటుంబం సీతాఫలం జ్యూస్ తీసుకెళ్లి తాగగానే పిల్లలు అవస్థకు గురయ్యారని వెంటనే వారిని హాస్పటల్ తీసుకెళ్లారని వారు అన్నారు. ఈ రకంగా పిల్లల మరియు ప్రజల ప్రాణాలతో చాలగటం ఆడుతున్న షాపులను గుర్తించాలని అలాగే బుధవారం మిఠాయ్ పొట్లం షాప్ లో మ్యానిపేక్షర్ డేట్ అయిపోయిన కూడా అమాయక ప్రజలను మోసం చేస్తూ అమ్ముతున్న షాప్ ను అధికారులు తక్షణమే సిజ్ చేయాలనీ మిఠాయి పొట్లం షాప్ లో ప్రజలు కొనవద్దని కొని ఈ రకంగా ఇబ్బందికి గురి కావొద్దు అని వారు అన్నారు. ఈ షాప్ ను ప్రభుత్వ అధికారులు సిజ్ చేయకుంటే దశల వారిగా ఆందోళన చేస్తామన్నారు.

## పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలి




గార్ల అక్టోబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని నవంబరు 5,6 తేదీలలో హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే రిలే నిరహరదీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పి రెడ్డి లు కోరారు. ప్రతినెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్వర్యంలో బుధవారం పట్టణ పురవీధులలో డప్పు లు కొడుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి దాస్, ఎస్ డి దస్తాగిరి, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్,నాయకులు, కార్మికులు టి.రమేష్, టి.విజయ,దేవి లాల్, కృష్ణ,దయాకర్, వెంకటేశ్వర్లు, సైదులు,సువర్ణ,భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):–బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటం వల్లేవిద్యుత్ చార్జీలు తగ్గాయని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు.

## ఎస్ ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ




కేసముద్రం,అక్టోబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ సైతం నిర్వహించి వాహనదారులను పరీక్షించారు.అదేవిధంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులను,వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎస్ ఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ...ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పానీయములు సేవించి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ఎస్ఐ తెలిపారు.చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చిన ఎడల సంబంధిత వాహన యజమానిపై కేసు నమోదు చేయబడుతుందని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించిన ఎస్సై



వర్ధన్నపేట.అక్టోబర్30(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేటలో నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎస్ఐ భుక్యా చందర్ పాల్గోన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అని ప్రజాక్షేత్రంలో సమస్యలు వెలికితీయాలి అని పేర్కొన్నారు అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్సైని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఫ్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# అగ్గి అంటుకుంటే బుగ్గే.!

**- జనవాసాల్లో టపాసుల దుకాణాల ఏర్పాటు**

**- పరిశీలించకుండానే అనుమతులు ఇచ్చిన అధికారులు**

**- నిర్వాహకుల నుంచి భారీగా వసూలు చేసిన ముడుపులు?**

**- నిర్వాకుల ఇష్టారాజ్యం**



కాటారం, అక్టోబర్ 30, మేజర్ సూర్య న్యూస్:దీపావళి టపాసుల వ్యాపారులు నిబంధనల ప్రకారం అగ్ని ప్రమాదాలు జరగకుండా నివాస ప్రాంతాలకు దూరంగా దుకాణాలను ప్రారంభించాలి. ఒక్క దుకాణం అనుమతికి రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖ, గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలి. తన దుకాణదారులు అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్య కారణంగా అన్ని శాఖల అధికారులకు డబ్బులు తీసుకుంటూ కళ్ళు మూసుకొని అనుమతులు ఇస్తున్నారు. అనుమతుల పేరట ముట్టుకుంటే భగ్గుమనేలా ఉంది. కానీ మండలంలోపోలీస్, ఫైర్, రెవెన్యూ, గ్రామపంచాయతీ శాఖ అధికారులు పరిశీలించకుండానే అనుమతులు మంజూరు చేశారు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారంనివాస గృహాలు, మార్కెట్లు, జన సాంద్రత లేని బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.మండలంలో రద్దీగా ఉండే ప్రదేశంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయడం చూస్తుంటే అక్కడ ఏమైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటి అన్నది అధికారులకు పట్టి పట్టకపోవడం శోచనీయం. చుట్టూ నివాసాలు ఉన్న ప్రదేశంలో పొరపాటున ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే దాదాపు చాలా కుటుంబాలు నష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు..ప్రతి దుకాణానికి దుకాణానికి మధ్యలో మూడు మీటర్ల దూరం ఉండేలా తాత్కాలిక రేకుల షెడ్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రతి దుకాణానికి రెండు బ్యారెల్ల నీటిని రెండు బకెట్లలో ఇసుకను, ఫైర్ సేఫ్టీ సిలిండర్లను అందుబాటులో ఉంచాలి. కానీ అదేవి పట్టించుకోకుండా నిబంధనలు గాలికి వదిలేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. టపాసు దుకాణ సమయంలో ఏలాంటి విచారణ పరిశీలన జరుపకోకుండా జారీ చేయడం వెనుక అగ్నిమాపక శాఖ డొల్లతనం కనబడుతుంది. అనుమతుల పేరట వెనుక ఆంతర్యం ఏమిటో ప్రశ్నార్ధకం.టపాసు దుకాణాలకు అనుమతులకు ఆ నాలుగు శాఖల అధికారుల అనుమతులు తప్పనిసరి. పక్కగా అనుమతులు ఇవ్వడానికి ఏ ఒక్క నిబంధన సరిపోదు కానీ అడ్డదారులు అనుమతులు ఇస్తారు. ఫైర్ సేఫ్టీ ఎక్కడ కనిపించదు, ఇక్కడే పెద్ద ఎత్తున ముడుపులు ముడుతాయి. మండలంలో నిబంధనలకు విరుద్ధంగా టపాసు దుకాణాలు ఏర్పడడంతో ప్రతి దుకాణదారుడు నుండి భారీ ఎత్తున పైసలు వసూలు చేసినట్లు బహిరంగనే విక్రియదారులు చెబుతున్నారు. కానీ మండలంలో ఏర్పాటుచేసిన టపాసు దుకాణాలలో ఎక్కడ కూడా నిబంధనలకు అనుకూలంగా దుకాణాలు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన టపాసు విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం-జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్



నెల్లికుదురుఅక్టోబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని ఐజే యు జిల్లా అధ్యక్షులుచిత్తనూరి శ్రీనివాస్ అన్నారు.బుధవారంమండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లోమండల జర్నలిస్టులు ఏర్పాటు చేసిన సమావేశానికిముఖ్య అతిథులుగాహౌసింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్,ఐజేయు జిల్లా అధ్యక్షులుశ్రీనివాస్ లుహాజరై మాట్లాడుతూఅర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అందించే ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లకోసం యూనియన్ తరపున దరఖాస్తులనుజర్నలిస్ట్ వెల్ఫేర్ హౌసింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులుసంపత్ కుమార్ కుమండల జర్నలిస్టులు అందజేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూప్రెస్ క్లబ్ స్వార్ధ ప్రయోజనాల కోసం కాకుండాజర్నలిస్టుల అందరి సమస్యలపట్ల హక్కుల సాధనకై పోరాడాలని అన్నారు.ప్రభుత్వం ఇచ్చే రాయితీలు సబ్సిడీలు అక్రిడేషన్ కార్డులఆధారంగా ఇస్తున్నందున ప్రతి జర్నలిస్టు ఆర్ఎస్ఐ సర్టిఫికెట్,ఎం ప్యానల్ లో ఉన్న పత్రికలలోపనిచేయడానికి కృషి చేయాలని,నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వంకమిటీ వేసి నిబంధనలు సిద్ధంచేస్తుందని,ఇప్పుడున్న కార్డు ఉదయించే అవకాశం ఉన్నందున ప్రతి జర్నలిస్టు అన్ని అర్హతలు ఉన్న పత్రికల్లో పని చేయడానికిప్రయత్నించాలని అన్నారు.సూర్యదినపత్రిక రిపోర్టర్ సింగరం నాగేంద్ర ప్రసాద్ జిల్లా అధ్యక్షులుశ్రీనివాస్ కి,హౌసింగ్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంపత్ కుమార్ కు శాలువాలు కప్పిసత్కరించారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రీహరి,సీనియర్ రిపోర్టర్లుమద్ది వెంకటేశ్వర్లు,నరసయ్య,పెరుమాండ్ల చంద్రమౌళి,పంజాల వాసుదేవ్,యాకన్న,ఉపేందర్,రమేష్, సంపత్,జగన్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శభాకాంక్షలు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30, మేజర్ న్యూస్(సూర్య):దీపావళి పండగ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్‌లి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.దీపావళి సందర్భంగా పిల్లలు, పెద్దలు తేడాలేకుండా టపాసులు కాల్చే సమయంలో మహిళలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని, పిల్లలపై నిఘా ఉంచాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. హ్యాపీ దివాళి.... సేఫ్ దివాళి.....

## ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ



వర్ధన్నపేట.అక్టోబర్30(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు.వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ, ట్రెజరర్ పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు కత్తి వేణు కుమార్, గడ్డం నాగరాజు,తేల్లపెల్లి హరీష్ గడ్డం రాజేందర్, ఆభర్ల రాజ కొమురయ్య, అనిల్ సట్ల, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ప్రమాద రహిత డివిజన్ చేయడమే లక్ష్యం

## డిఈఈ వై.రాంబాబు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్30,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని పామునూరు గ్రామాన్ని విద్యుత్తు శాఖ డిఈఈ వై.రాంబాబు బుధవారం సందర్శించారు. గ్రామంలోని విద్యుత్ నియంత్రిక ఎస్ఎస్ 36/25కెవిఎ గద్దె ఎత్తుతక్కువ ఉన్న విషయాన్ని గమనించి దగ్గరుండి ఎత్తును పెంచడమే కాకుండా నియంత్రిక ఏబీ స్విచ్ సరిగా లేని వివిధ పరికరాలను మార్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ ను విద్యుత్తు ప్రమాద రహిత డివిజన్ గా చేయడమే లక్ష్యంగా సిబ్బంది సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. అందుకు ఎక్కడ ఏ పరికరాలు అవసరమున్న తక్షణమే అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు గుర్తించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. నియంత్రికల గద్దె ఎత్తు పెంచడం,వదులుగా ఉండి క్రిందికి వేలాడుతున్న లైన్లు సరిచేయడం,అవసరమున్న కాడ మధ్య స్తంబాలు నాటించడం,డబుల్ సప్లయి ఉన్న స్థంబాల పై పెయింట్ తోని వ్రాసి పెట్టడం లాంటివి చేపట్టడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈ శివ కుమార్,లైన్ ఇన్స్పెక్టర్ పెద్దిరెడ్డి,లైన్మెన్ లక్పతి,రెట్కతులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి





### నిర్మాణపరంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేద్దాం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 30 మేజర్ న్యూస్(సూర్య)అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి అన్ని అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం బుదవారం ఎం.ఆర్.పి.ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ అధ్యక్షతన లేబర్ కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశంలో గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని, ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకు వస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడిలేదని ని ప్రశ్నించారు. కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ రెండో వారంలో అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. నవంబర్ 16 న మంద కృష్ణ మాదిగ గారి మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమవుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు కొనసాగుతుందని , డిసెంబర్ 21 న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమలన్ని జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందకుమార్ మాదిగ ఎంఎస్పి జాతీయ నేత బొర్ర బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్, జాతీయ అధికార ప్రతినిధి బొడ్డు దయాకర్ మాదిగ, మాజీ ఎమ్మార్పీఎస్, పొలిటి బ్యూరో సభ్యులు, వేల్పుల సురన్న మున్నూర్ ఎంఎస్పి జాతీయ నాయకులు బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్యడ మల్లేష్ మాదిగ మాజీ జిల్లా అధ్యక్షులు మంద రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, బిర్రు మహేందర్ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, కల్లెపల్లి ప్రణయ్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కంది కట్ల విజయ్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఏకు శంకర్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, రాష్ట్ర కార్యదర్శి తడుగుల విజయ్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, ఇనుముల నర్సయ్య మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తాల్లపెల్లి కుమార్, వి.హెచ్.పి.ఎస్. ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బాబురాజు యదవ్, వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు పల్లె ఉదయ్ మాదిగ, ఎం.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్, మహబాద్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎం.ఎస్.పి జనగామ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యామ్ మాదిగ, ఎం.ఎస్.పిములుగు జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమోలీ మాదిగ, ఎం.ఎస్.పి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గోలి సుధాకర్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా నాయకులు అంకిల్ల రాజు మాదిగ ఎమ్మార్పీఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు..